بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡم     نَحْمَدُہٗ وَنُصَلِّیْ عَلٰی رَسُوْلِہِ الْکَرِیْمِ     وَعَلٰی عَبْدِہِ الْمَسِیْحِ الْمَوْعُوْد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:**
సయ్యద్ రసూల్
నియాజ్
**ఉపసంపాదకులు:**
ముహమ్మద్
అక్బర్

# బదర్

తెలుగు వార పత్రిక

The Weekly
BADAR
Qadian
Telugu

సంపుటి
3
సంచిక
10
వార్షిక చందా
300/-రూ॥

www.akhbarbadrqadian.in

08 మార్చి 2018, 19 జమాది ఉస్సాని 1439 హి.ఖ, 08 అమాన్ 1397, హి.శ,


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِکْ لَنَا فِیْ عُمْرِہٖ وَاَمْرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَاَقِیۡمُوا الصَّلٰوۃَ وَاٰتُوا الزَّکٰوۃَ ؕ وَمَا تُقَدِّمُوۡا لِاَنۡفُسِکُمۡ مِّنۡ خَیۡرٍ تَجِدُوۡہُ عِنۡدَ اللّٰہِ ؕ اِنَّ اللّٰہَ بِمَا تَعۡمَلُوۡنَ بَصِیۡرٌ ○ (سورۃ البقرہ :111)

“ ప్రార్ధనలు (నమాజ్‌లు) చేయుడు. దానము (జకాత్) చేయుడు. మీరు మీ కొరకు ముందు పంపిన మేలునంతయు మీరు అల్లాహ్ వద్ద పొందెదరు. నిశ్చయముగా మీరు చేయునదంతయు అల్లాహ్ చూచుచున్నాడు.”

(బఖ్రహ్ :111)

**నేను నా ప్రకాశమును చూపెదను. నా దివ్యశక్తితో నీ ఎదుగుదలను పెంచెదను. ప్రపంచమునందు ఒక భయపెట్టువాడు వచ్చెను, కాని ప్రపంచం అతనిని స్వీకరించలేదు. కాని దేవుడు అతనిని స్వీకరించును. ఎన్నో శక్తివంతమైన నిదర్శనాలతో అతని సత్యతను నిరూపించును.**

**అంతర్గత, బహిర్గతల తీవ్ర వ్యతిరేకతల వలన ఈ పరంపర స్థిరపడుననే నమ్మకం బాహ్యాముగా ఏర్పడకున్నను దేవుడు తన ప్రకాశవంతమైన నిదర్శనాల ద్వారా ప్రపంచ దృష్టిని ఈ పరంపర వైపునకు మళ్ళించును,**

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

111వ నిదర్శనము: బరాహీనే అహ్మదీయలో ఒక భవిష్యవాణి ఇట్లు గలదు. నేను నా ప్రకాశమును చూపెదను. నా దివ్యశక్తితో నీకు అభివృద్ధిని ప్రసాదించెదను . ప్రపంచమునందు ఒక భయపెట్టువాడు వచ్చెను, కాని ప్రపంచం అతనిని స్వీకరించలేదు. కాని దేవుడు అతనిని స్వీకరించును. ఎన్నో శక్తివంతమైన నిదర్శనాలతో అతని సత్యతను నిరూపించును. ఈ భవిష్యవాణి చేయబడి 25 సంవత్సరములు గడిచినవి. ఈ భవిష్యవాణి నాకంటూ ఎలాంటి పరిచయం లేని కాలం నాటిది. ఈ భవిష్యవాణి యొక్క ముఖ్యోద్దేశం ఏమిటనగా, అంతర్గత, బహిర్గతల తీవ్ర వ్యతిరేకతల వలన ఈ పరంపర స్థిరపడుననే నమ్మకం బాహ్యాముగా ఏర్పడకున్నను దేవుడు తన ప్రకాశవంతమైన నిదర్శనాల ద్వారా ప్రపంచ దృష్టిని ఈ పరంపర వైపునకు మళ్ళించును, అదే విధముగా నా సత్యాన్ని నిరూపించుట కోసం ఎన్నో శక్తివంతమైన నిదర్శనాలను చూపును. కావున ప్లేగువ్యాధి కూడ ఆ నిదర్శనాలలోని ఒక నిదర్శనముగా మనము చెప్పుకోవచ్చును. ఈ నిదర్శనమును గూర్చి చాలా కాలం ముందే తెలియజేయడం జరిగింది. నేడు ప్రపంచములో సంభవించుచున్న భూకంపాలు కూడ ఆ నిదర్శనాలలో ఒక నిదర్శనమే. ఇవియేగాకా మరేలాంటి నిదర్శనాలను చూపునో తెలియదు. ఈ భవిష్యవాణిలో పేర్కొనట్లుగా అల్లాహ్ తాలా స్వయముగా తన దివ్యశక్తితోనే ఈ జమాఅత్‌ను సుస్థిరపర్చాడు అని తెలుపడంలో ఎలాంటి సంశయం లేదు. లేనిచో ఒకవైపు జాతి ప్రజలు ఇంతగా ద్వేషిస్తుంటే మరొక వైపు ఇంత తొందరలో ఈ జమాఅత్ లక్షలలో చేరుకోవడం సామాన్యమైన విషయమేమి కాదు. వ్యతిరేకులు చాలా వరకు ఆటంకములు కల్పించారు, కాని దేవుని ఆకాంక్ష ముందు వారి ఏ ఒక్క ప్రయత్నం నిలువలేదు.

112వ నిదర్శనము: గుర్దాస్‌పూర్ జిల్లా, బటాల మండలంలో కొందరు వ్యవసాయ గుత్తేదారులపై మాదొక వ్యాజ్యము కొనసాగుచుండెను. ఈ వ్యాజ్యపు తుది తీర్పు మాకు అనుకూలముగా వచ్చునని స్వప్నం ద్వారా తెలియజేసెను. ఈ స్వప్నంను నేను అనేకుల ముందు వినిపించాను. నా వద్దకు వచ్చివెళ్ళే శరంపత్ అనే ఒక హైందవ వ్యక్తికి కూడ ఈ భవిష్యవాణిని గూర్చి వివరిస్తూ తుది తీర్పు మాకు అనుకూలముగా వచ్చునని తెల్పినాను. ఆ తరువాత తుది తీర్పు వెలువడు రోజున మా వైపు నుండి న్యాయస్థానంలో హాజర్ కావలసిన ఒక వ్యక్తి అనుకోకుండా హాజర్ కాలేకపోయేను.రెండవ పక్షం వారు సుమారు 15 నుండి 16 మంది వరకు హాజిరయ్యారు. అసర్ సమయంలో వారందరు బయటికి వచ్చి వ్యాజ్యము కొట్టివేయబడిందని తప్పుడు ప్రచారం చేయడం ప్రారంభించారు. అప్పుడు ఆ హైందవ వ్యక్తియే మస్జిద్‌లో ఉన్న నా వద్దకు పరుగెత్తుకుంటూ వచ్చి హేళనగా చూడండి మీ వ్యాజ్యము కొట్టివేయడం జరిగిందని తెలుపెను. అందుకు నేను ఈ విషయం నీకు ఎవరు చెప్పారని ప్రశ్నించగా ప్రతివాదులు బయటకు వచ్చి ప్రచారం చేస్తున్నారని సమాధాన మిచ్చెను. ఈ విషయం వినడంతోనే నేను ఆశ్చర్యపోయాను. ఎందుకనగా ప్రచారం చేయువారు 16 మంది. వారిలో కొందరు హైందవులు కాగా, మరి కొందరు ముస్లింలు. ఆ సమయంలో నాకు కల్గిన బాధను, ఆందోళనను నేను వర్ణించలేను. ఆ హైందవుడు నాకు ఈ విషయంను తెల్పి ఆనందముతో రోడ్డుపైకి పరుగెత్తసాగెను. ఒక రకముగా ఇస్లాంను దూషించుటకు అతనికి ఒక అవకాశం లభించినట్లైనది. కాని ఆ సమయంలో నేను ఎదుర్కొన్న పరిస్థితి నా శక్తికి మించినది. ఆసర్ సమయ మవుచున్నది, నేను మస్జిద్‌లో ఒక మూలకు కూర్చొని ఉన్నాను. తమకు అనుకూలముగా తుది తీర్పు వెలువడుననే భవిష్యవాణి అసత్యమైనదని ఈ హైందవుడు చిరకాలం హేళన చేయునని మనస్సులో ఆందోళన చెలరేగింది. ఆ సమయంలోనే శూన్యంలో నుండి ఒక భీకర శబ్దం వినిపించింది. ఆ శబ్దం బయటి నుండి ఎవరో గట్టిగా పిలిచినట్లు వినిపించింది.. ఆ శబ్దపు పదాలు ఇలా గలవు. తీర్పు అనుకూలముగా వచ్చింది. ముసల్మానుడే!. అనగా నీవు నమ్మలేకుంటివా, అప్పుడు నేను నిలబడి మస్జిద్‌లో నలువైపుల పరీక్షించి చూడగా ఎవ్వరు కనిపించలేదు. చివరికి అది దేవదూతల పలుకులు అని విశ్వసించసాగాను. వెంటనే నేను ఆ హైందవుడిని పిలిపించాను. దేవదూతల సందేశమును అతనికి వినిపించాను, కాని అతడు నమ్మలేని స్థితిలో ఉన్నాడు. ఉదయం నేను స్వయముగా బటాలలో గల మండల కార్యలయమునకు వెళ్ళాను. హాఫిజ్ హిదాయత్ అలి అనే వ్యక్తి తహసీల్దారుగా బాధ్యతలు చేపట్టుచుండిరి. కాని అతడు ఆ రోజు కార్యాలయమునకు రాలేదు. అతని స్థానంలో మిత్రదాస్ అనే ఒక హైందవుడు గలడు. మా వ్యాజ్యము కొట్టివేయబడినదా? అని నేను అతనిని అడిగి తెలుసుకోగా, అందుకు అతడు లేదు మీకు అనుకూలముగా తీర్పు ఇవ్వడమైనది అని సమాధానం ఇచ్చెను. అందుకు నేను అతనితో మరి ప్రత్యర్థులు ఖాదియాన్‌కు చేరుకొని వ్యాజ్యము కొట్టివేయబడిందని ప్రచారం చేస్తున్నారు కదా! అని మరల ప్రశ్నించగా, అతడు అది కూడ వాస్తవమే. జరిగినదేమనగా, తహసిల్దార్ గారు వ్యాజ్యపు పూర్వపరాలు పరిశీలిస్తుండగా నేను ఒక అత్యవసర పనిపై బయటికి వెళ్లాను. తహసిల్దారు క్రొత్తవారు, వారికి వ్యాజ్యపు పూర్వపరాల గురించి ఏమియు తెలియదు. అందువలన ప్రత్యర్థులు యజమాని అనుమతి లేకుండా వ్యవసాయ భూములలో గల చెట్లను కౌలుదారులు కొట్టుకోవచ్చుననే ఒక తీర్పును వారి ముందు ప్రవేశపెట్టడం జరిగింది. ఆ తీర్పును చూసి తహసిల్దారు గారు వ్యాజ్యము కొట్టివేసిరి. వారికి వెళ్ళిపోవుటకు అనుమతి నిచ్చిరి. నేను తిరిగి వచ్చాక తహసిల్దారు గారు తీర్పును వ్యాజ్యపు ఫైలులో పొందు పర్చమని నాకు ఒక ప్రతిని ఇచ్చిరి. నేను దానిని చదువిన తరువాత తహసిల్దారు గారితో మీరు పెద్ద పొరపాటు చేసినారు. పై తీర్పు వలన మీరు ఈ తీర్పును ఇచ్చారు, వాస్తవానికి ఈ తీర్పును అప్పీలు చేసినప్పుడే రద్దు చేయబడింది. ప్రత్యర్థులు కావాలనే వ్యాజ్యమును తప్పుదారి పట్టించారు అని తెల్పి రద్దు చేసిన ప్రతిని వారికి చూపించాను. అప్పుడు తహసిల్దారు గారు మొదటి తీర్పును కొట్టివేసి మీకు అనుకూలముగా తీర్పునిచ్చారు అని సమాధానం ఇచ్చిరి. ఈ భవిష్యవాణికి చాలా మంది హిందువులు, చాలా మంది ముస్లింలు కూడ సాక్షులు గలరు. అంతేగాకా వ్యాజ్యము కొట్టివేయ బడిందనిఎంతో ఆనందముతో వార్తను నా వద్దకు తీసుకొచ్చిన శరంపత్ కూడ ఈ భవిష్యవాణికి సాక్షిగా ఉన్నాడు. ఫల్ హందులిల్లాహ్ అలా జాలిక్ దైవకార్యములు ఎన్నో అద్భుతాల ద్వారా బహిర్గత మవుతుంటాయి. మావైపు నుండి ఒక్కరు లేనందున ప్రత్యర్థుల తప్పుడు సాక్షాధారాల వలన తహసిల్దారు తప్పుడు తీర్పునిచ్చుటకు కారణమైనది. వాస్తవానికి ఇది కూడ దేవుని ఆకాంక్ష మేరకే జరిగింది. లేనిచో ఈ భవిష్యవాణికి ఇంతటి గుర్తింపు ఎలా వచ్చి ఉండేది. **(హఖీఖతుల్ వహీ, రూహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 272).**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రొప్రయిటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**సంపాదకీయం:- ( చివరి భాగం)**

**వ్యాసం: దైవ మార్గములో ఖర్చు చేయడం.**

వ్యాసకర్త: **మౌలాన అతావుల్ ముజీబ్ రాషిద్**
(ఇమాం మస్జిద్ ఫజల్ లండన్)

(గత సంచిక తరువాత)

అల్లాహ్ తాలా తన ప్రత్యేక దయానుగ్రహములతో జమాఅత్ స్త్రీ, పురుషులకు ధన త్యాగం చేయు మైదానంలో అసాధరణమైన, ఆశ్చర్యకరమైన ఉదాహరణను ప్రదర్శించే అవకాశమును కల్పించాడు. ఎంతో విశాల హృదయంతో, అల్లాహ్ తాలా ప్రీతి కొరకు, తమకు దేవుడు అనుగ్రహించిన సంపదను త్యాగము చేయు సధావకాశమును అల్లాహ్ తాలా సంపన్నులకు కూడ కల్పించెను. పేదవారు కూడ తమ స్వచ్ఛత, స్వాభిమానం, సంకల్పం దృష్ట్యా ఎవరిని తీసిపోరు. అనేక సంఘటనల నుండి ఒక సంఘటనను నేను ఈ సందర్భముగా మీముందు ప్రస్తావించెదను.

ఖాదియాన్ ప్రారంభకాలమునకు చెందిన ఘటన ఇది. రెండవ ఖలీఫా గారి ఉత్తారిధిత్వ కాలంలో ఒక పేద మహిళ చేసిన త్యాగమును కీ॥శే॥ మా తల్లి గారు నాకు ఎన్నో సార్లు వినిపించిరి. ఒక సమావేశంలో హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహ్ అనుహు ధన త్యాగమును గూర్చి ప్రోత్సహించసాగిరి. పేదరాలు, నిస్సహాయురాలైన ఈ మహిళ ధనవంతులు త్యాగాలు చేసి పుణ్యం సాధించుకొనుచున్నారు, నేను మాత్రం త్యాగం చేయలేక పోవుచున్నాను కదా అని ఆవేదన చెందసాగినది. తనను కలవర పెడుచున్న ఆ ఆవేదనతోనే ఇంటికి చేరుకున్నది. ఇంట్లో గల సామాగ్రిని విక్రయించి గతంలోనే చందా చెల్లించినది. కావున చుట్టు ప్రక్కల చూడగా తాను పెంచుకొనుచున్న ఒక కోడి కనిపించినది. ఆ కోడినే తీసుకవచ్చి హుజూర్ గారి సమక్షంలో చందా రూపంలో చెల్లించిరి. అయినా కూడ అసంతృప్తితో ఇంటికి చేరుకొని ఇంట్లో గల రెండు మూడు కోడి గ్రుడ్లను కూడ తీసుకవచ్చి ఇచ్చిరి. వారిలో ఎంతటి త్యాగ స్ఫూర్తి గలదనగా, ఒకచోట ప్రశాంతంగా కూర్చోలేకుండిరి. ఒక ప్రక్క హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర) ప్రసంగం కొనసాగుచుండగానే ఇంటికి చేరుకొని ఏదైన కనిపించినచో బాగుండును, దానిని తీసుకవెళ్ళి చందాగా చెల్లించెదననే తపన వారిలో కనిపిస్తున్నది. తన భర్త ఒక విరిగిపోయినా మంచంపై కూర్చొనెను. అతను ఆ మహిళతో ఇంకా ఏమి వెదుకుచున్నావు. ఇంట్లో ఉన్నవన్ని చందాలో చెల్లించావు. ఇంట్లో ఏ వస్తువు మిగలలేదు కదా! అని సంభాషిస్తుండగా, తన సమస్తంను దేవుని మార్గంలో త్యాగం చేయుటకు సంకల్పించుకున్న ఆ దైవదాసురాలు ఆవేశంతో ఇలా మందలించెను.

" మౌనంగా కూర్చొనుము. నాకు తోచినచో నేను నిన్ను కూడ అమ్మివేసి చందా చెల్లించెదను!."

(అహ్మదియ్యత్ ప్రపంచమునకు ఏమి ఇచ్చినది?. పుట 49)

**ముగింపు:**

ఇస్లాం అహ్మదీయత్ అభిమానుల ఈ త్యాగాలు, వారి అంకిత భావాలు, వారి విశ్వాసభరిత నడవడికలు మనకోసం నిశ్చయముగా మార్గదర్శకాలు. మీరు ఈ ఘటనలను కేవలం క్షణం పాటు ఆనందించడం కోసం, తల దులుపుకోవడం కోసం కాకుండా, ఈ పవిత్రమైన ఆదర్శనములను ఆచరించి కొనసాగించుటకు ఒక్కొక్క ఘటన మనలను ఆహ్వానిస్తున్నాయి. ఈ మార్గంలో పయణించిన వారు తమ మజిలీని చేరుకున్నారు. నేడు ఈ ధన త్యాగపు మార్గంలో పూర్తి నమ్మకంతో ముందుకు పయణించటం కూడ మన బాధ్యత. అంతేగాకా త్యాగాల జెండాను మన పూర్వికులు ఏ విధముగా క్రిందికి తల దించకుండా ఎత్తుకున్నారో అదే విధముగా నేడు మనము కూడ దాని ఉచ్ఛస్థితి కోసం మన ప్రాణాలను, ధనమును త్యాగము చేద్దాం. అంతేగాని అహ్మదీయ్య నామమునకు ఎలాంటి తలవంపులు గాని, మచ్చలు గాని రాకుండా చూద్దాం.

ఈ ప్రపంచం తాత్కాలికమైనదని, కొన్ని రోజులకే పరిమితమైనదనే విషయంను మనము గుర్తుంచుకోవాలి. మనలో ప్రతి ఒక్కరు ఈ తాత్కాలిక స్థావరంను వీడి, పరలోకపు ప్రయాణమును ప్రారంభించవలసి ఉంది. ఇలాంటి ప్రయాణం కోసం మనము ఎలాంటి ప్రయాణసామాగ్రిని సిద్ధం చేసుకున్నామనే ఆలోచన, ఆవేదన ప్రతి ఒక్కరికి ఉండాలి. ఒకవేళ ఎవరైన నేను నా ఆస్థిపాస్థులను, భవంతులను, సిరి సంపదలను తన వెంట తీసుకవెళ్ళుతానని భావించినచో అతని కన్న మూర్ఖుడు మరొకడు ఉండునా?. ఈ ప్రపంచానికి వచ్చే ప్రతి వ్యక్తి ఒట్టి చేతులతోనే వచ్చును. ఒట్టి చేతులతోనే తిరిగి వెళ్ళును. ప్రపంచపు ఈ సిరి సంపదలు, భోగభాగ్యాలు, భార్య, పిల్లలు, బంధుమిత్రువులు అందరు ఈ ప్రపంచంలోనే ఉండిపోతారు. చనిపోయిన వ్యక్తితో పాటు ఈ ప్రపంచం నుండి వెళునది మరియు అతనికి ప్రయోజనం చేకూర్చునది కేవలం అతని సత్కర్మలు మాత్రమే.

ఆ సత్కార్యములలో దైవ మార్గంలో ఖర్చు చేయుటకు అత్యున్నత పుణ్యఫలం గలదు. ఒకవేళ అల్లాహ్ తాలా అనుగ్రహించిన సంపద నుండి అతని ప్రీతి కోసం మనస్ఫూర్తిగా దైవ మార్గంలో ఖర్చు చేసినచో, ఈ త్యాగం తప్పకుండా ప్రయాణ సామాగ్రియే అగును. ఇదియే ప్రళయ దినమున అతనికి తోడుగా నిలుచును. ప్రళయ దినమున ప్రయోజనం చేకూర్చు సంపద కూడ ఈ త్యాగమే. హజ్రత్ సాహెబ్జాదాహ్ మిర్జా బషీర్ అహ్మద్ (ర) ఎంత మధురముగా తెలిపెనుకదా!.

یہ زر و مال تو دنیا ہی میں رہ جائیں گے
حشر کے روز جو کام آئے وہ زر پیدا کر

కావున ఈ ప్రపంచ సిరి సంపదలు పరలోకములో ప్రయోజనం చేకూర్చుననే భ్రమ మనలో ఎవ్వరికి ఉండరాదు. ఈ ప్రాపంచిక సంపదలను దైవ మార్గంలో ఖర్చు చేసి దేవుని శాశ్వతమైన ప్రీతిని, అశేష సంపదలను పొందువారే నిజమైన వివేకవంతులు, విజ్ఞులు. ధనంను దైవ మార్గంలో ఖర్చు చేసినచో తన సంపద తరిగిపోవుననే ఆలోచనలు ఎన్నడు వారికి కలుగవు. ఇది కేవలం షైతాన్ ఆలోచనయే. వాస్తవం ఏమిటనగా, దైవ మార్గంలో ఖర్చు చేసినచో ధనం తరిగిపోదు. లెక్కలేనంతగా పెరిగిపోతుంది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక ఫార్సి పద్యంలో ఇలా తెల్పిరి.

زبذلِ مال در راہش کسے مفلس نمی گردد
خدا خود مے شود ناصر اگر ہمت شود پیدا

అనగా దైవ మార్గంలో ధనమును ఖర్చు చేసినచో ఎవరు పేదవారు కారు. ఒకవేళ మానవుడు ఈ మార్గంలో ధైర్య, సాహసాలు ప్రదర్శించినచో దేవుడే అతని పోషకుడగును, సహాయకుడగును.

దయామయుడు, కారుణ్యమూర్తి అయినా దేవుని స్వర్గంను కోరువారందరి బాధ్యత ఏమనగా, స్వచ్ఛమైన వాగ్దానాలను చేసి నెరవేర్చు అతని వాగ్దానాలపై పూర్తి నమ్మకంతో ధన త్యాగపు మైదానాలన్నింటిని ఎంత వైభవముగా దాటవలెననగా వారికి ఈ ప్రపంచములోనే ఈ శుభవార్త అందవలెను.

فَادْخُلِيْ فِيْ عِبَادِيْ ۝ وَادْخُلِيْ جَنَّتِيْ ۝

ఓ నా ప్రియమైన దాసులారా! నా మార్గంలో మిమ్ములను మీరు అంకితం చేసుకోను వారలారా!, భయపడుచు రండి, నా శాశ్వతమైన స్వర్గంలోకి ప్రవేశించండి.

(అల్ ఫజర్ : 30,31)

అల్లాహ్ తాలా మనందరికి ఈ శాశ్వత శిభిరంలో చేర్చుగాకా!
(ఆమీన్.)

**సమాప్తం**

# జుమా ప్రసంగము

ఈ సూక్తులలో అల్లాహ్ తాలా విశిష్ట లక్షణాల ప్రస్తావన, వాటి ప్రాముఖ్యత, వైభవమును గూర్చి గలదు. ఈ సూక్తుల ప్రాముఖ్యతను వివరిస్తూ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక హదీస్‌లో ఇలా తెల్పినారు. హజ్రత్ అబూహురైర ఉల్లఖేనం ప్రకారం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పినారు: ఒకరు ఉదయం వేళ حمٓ నుండి الیه المصیر పఠించి మరల ఆయతుల్ కుర్సి పఠించినచో ఈ రెండింటి ద్వారా అతడు సాయంకాలం వరకు కాపాడబడుతాడు. ఒకవేళ ఈ రెండింటినిం ఎవరైన సాయంకాలం పఠించినచో అతడు ఉదయం వరకు కాపాడబడుతాడు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం హంద్ అనే పదాన్ని విశ్లేషిస్తూ ఇలా తెల్పిరి: "పొగడ్తకు అర్హత కల్గిన ఒక పుణ్యకార్యమును తలపెట్టినప్పుడు చేయు ప్రశంసను మరియు ఏదేని బహుమానమును తాను ఉద్దేశపూర్వకముగా బహుకరించు దాతను, ఉపకారిని స్మరించుటనే హంద్ అంటారు." మరల ఇట్లనిరి. " అందుకే వాస్తవమైన హంద్ కేవలం అనుగ్రహాలకు, ప్రకాశాలకు నెలువైన మూలస్వభావికుడికి, మరియు ఎలాంటి ఒత్తిడి, అజ్ఞానంతో గాకా, పూర్తి విజ్ఞానంతో ఉపకారం చేయు వారికే ఉచ్చరించబడుతుంది."

నిశ్చయముగా నేను నా లక్షణాలతో, అద్భుతాలతో గుర్తింపబడుతాను. నా కుండపోత వర్షపు అనవాళ్ళు నా శుభప్రదమైన మబ్బులతో తెలియును. ఎవరైతే నన్ను సంపూర్ణ లక్షణాలన్నింటికి, అద్భుతాలన్నింటికి సంగముడిగా భావించెదరో, మరియు వారు ఎక్కడ ఏ అద్భుతమును చూసిన కూడ దాని తుది దశ నానుండేనని గ్రహించెదరో, వారికి కనిపించు, వారి ఆలోచనలకు తట్టు ప్రతి వైభవమును, వారి అభిప్రాయములతో కూడిన అద్దంలో కనిపించు ప్రతి దానిని వారు నానుండేనని గ్రహించినప్పుడు అలాంటి వారందరు నా అవగాహణ మార్గములో పయణించుచున్నారని అర్థం. సత్యం వారి వెంటనే గలదు. వారే విజయంను పొందెదరు."

మానవులందరు ఒకే రకమైన శరీరాకృతిని కల్గి ఉన్నందున, వాస్తవానికి షిఫాఅత్ స్వీకరించడం అతని పనియే అయినా మీరు మాత్రం తమ సోదరుల కోసం షిఫాఅత్ చేయము, అనగా వారి కోసం దుఆ చేయగలరు. షిఫాఅత్ నుండి అనగా సానుభూతితో కూడిన దుఆ నుండి దూరం ఉండకుము. ఈ హక్కు పరస్పరం మీ అందరికి గలదు. వాస్తవానికి షిఫాఅత్ అనే పదం షఫఅ నుండి తీసుకోవడం జరిగింది..... కావున మానవుడు పూర్తి సానుభూతితో ఇతరుల ప్రయోజనం చేకూర్చుటలో నిమగ్నమైనప్పుడే షఫి అనబడును.

ఈ అంశమును మనము మన యుందు ఉంచుకొనుచు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సూచన ప్రాయముగా పఠించినచో అతడు అల్లాహ్ తాలా రక్షణలో ఉండును. ఈ సూక్తులను కేవలం పఠించడమే గాకుండా వాటి భావాన్ని కూడ గ్రహిస్తూ వాటిని అనుసరించడం తప్పనిసరి. ఈ సూక్తులను గూర్చి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పిన వివేకంను, విజ్ఞానంను పొందుటకు కూడ ప్రయత్నించవలెను. ఈ విషయాలను పాటించినప్పుడు మానవుడు అల్లాహ్ తాలా దయ వలన అతని రక్షణలో ఉండును. దీనికి అనుగుణముగా జీవితమును జీవించు భాగ్యమును అల్లాహ్ తాలా మనందరికి అనుగ్రహించు గాకా!. (ఆమీన్).

నమాజ్‌ల తరువాత నేనొక జనాజ నమాజ్‌ను చదువించెదను. ఈ జనాజ గౌ॥ ఆబిద భేగం భర్త అబ్దుల్ ఖాదిర్ డాహేరి గారిది. వీరు జనవరి 22వ తేదిన 75 సంవత్సరాల వయస్సులో పరమపదించిరి. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

**సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 02 ఫిబ్రవరి 2018 ( 02 తబ్లీఘ్ 1397 హి.షు) తేదీన బైఅతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

حٰمٓ ○ تَنْزِيْلُ الْكِتٰبِ مِنَ اللّٰهِ الْعَزِيْزِ الْعَلِيْمِ ○ غَافِرِ الذَّنْۢبِ وَقَابِلِ التَّوْبِ شَدِيْدِ الْعِقَابِ ۙ ذِى الطَّوْلِ ۭ لَآ اِلٰهَ اِلَّا هُوَ ۭ اِلَيْهِ الْمَصِيْرُ ○ (المومن: 2 تا 4)

اَللّٰهُ لَآ اِلٰهَ اِلَّا هُوَ ۚ اَلْحَيُّ الْقَيُّوْمُ ۚ لَا تَاْخُذُهٗ سِنَةٌ وَّلَا نَوْمٌ ۭ لَهٗ مَا فِي السَّمٰوٰتِ وَمَا فِي الْاَرْضِ ۭ مَنْ ذَا الَّذِيْ يَشْفَعُ عِنْدَهٗٓ اِلَّا بِاِذْنِهٖ ۭ يَعْلَمُ مَا بَيْنَ اَيْدِيْهِمْ وَمَا خَلْفَهُمْ ۚ وَلَا يُحِيْطُوْنَ بِشَيْءٍ مِّنْ عِلْمِهٖٓ اِلَّا بِمَا شَاۗءَ ۚ وَسِعَ كُرْسِيُّهُ السَّمٰوٰتِ وَالْاَرْضَ ۚ وَلَا يَـــُٔـــوْدُهٗ حِفْظُهُمَا ۚ وَھُوَ الْعَلِيُّ الْعَظِيْمُ ○ (البقرة: 256)

అనగా అపారదయామయుడు పరమ కారుణ్యమూర్తి అల్లాహ్ నామముతో. సకల సంకీర్తనలకు అర్హుడు, గౌరవ ప్రదమైనవాడు. ఈ గ్రంథపు అవతరణ శక్తి మంతుడు, సర్వజ్ఞుడు అల్లాహ్ వైపు నుండి అయినది. అతడు పాపములను క్షమించువాడు, పశ్చత్తాప క్షమాపణను స్వీకరించువాడు. శిక్షించుటలో కఠినుడు. అధికముగా ప్రసాదించువాడు, ధాతృత్వము గలవాడు, అతడు తప్ప మరో ఆరాధ్యదైవము లేదు.అతని వైపునకే తిరిగి పోవలసియున్నది.

రెండవ సూక్తి ఆయతుల్ కుర్సి అల్లాహ్ అతనికి తప్ప మరే ఆరాధ్యదైవము లేదు. అతడు సంపూర్ణ జీవనుడు, స్వయంభువు, సర్వ స్థితి కారణుడు, అతనికి కునుకురాదు, నిద్దుర ఆవహించదు. ఆకాశమునందున్నదంతయు, భూమినందున్నదంతయు అతనిదే. అతని ఆజ్ఞ లేనిదే అతని ముందు మధ్యవర్తిత్వము వహించుటకు ఎవడు సాహసించును? వారి ముందున్నదంతయు, వారి వెనుకనున్నదంతయు అతడెరుగును. అతడు కోరినది తప్ప అతని జ్ఞానమును వారు ఊహించలేరు. అతని రాజ్యము భూమ్యాకాశములను ఆవరించి యున్నది. ఆ రెండింటి సంరక్షణములో అతనికి అలసట రాదు. అతడు ఉన్నతుడు, మహావైభవోపేతుడు.

పైన పేర్కొబడిన సూక్తులు అల్ మోమినూన్ అధ్యాయమునకు చెందినవి, బిస్మిల్లాహ్ తో కలపి ఇవి నాలుగు సూక్తులు. రెండవ సూక్తి నేను ముందుగా తెల్పినట్లుగా ఆయతుల్ కుర్సి. ఇది అల్ బఖరహ్ ఆధ్యాయములో గలదు.

ఈ సూక్తులలో అల్లాహ్ తాలా విశిష్ట లక్షణాల ప్రస్తావన, వాటి ప్రాముఖ్యత, వైభవమును గూర్చి గలదు. ఈ సూక్తుల ప్రాముఖ్యతను వివరిస్తూ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక హదీస్‌లో ఇలా తెల్పినారు. హజ్రత్ అబూహురైర ఉల్లఖేనం ప్రకారం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పినారు: ఒకరు ఉదయం వేళ حمٓ నుండి الیه المصیر పఠించి మరల ఆయతుల్ కుర్సి పఠించినచో ఈ రెండింటి ద్వారా అతడు సాయంకాలం వరకు కాపాడబడుతాడు. ఒకవేళ ఈ రెండింటినిం ఎవరైన సాయంకాలం పఠించినచో అతడు ఉదయం వరకు కాపాడబడుతాడు.

(సునన్ తిర్మిజి, అబ్‌వాబుల్ ఫజాయిలుల్ ఖుర్‌ఆన్, బాబ్ మా జఅ ఫి సూరతుల్ బఖ్రహ్‌వ ఆయతుల్ కుర్సి , హదీస్ సంఖ్య 2879)

అనునది అల్ మోమినూన్ అధ్యాయపు రెండవ సూక్తి. బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం మొదటి సూక్తి. రహ్మాన్ మరియు రహీంల భావంను విశదీకరించడం జరిగింది. కాని అను సూక్తి గలదు. వీటిని సంఖ్యాపర భావం గల పదాలుగా చెప్పుకోవచ్చును. అనే అక్షరాలలో హమీద్ మరియు మజీద్ అనే పదాలు అంతర్లీనమై ఉన్నవి. హమీద్ అనగా, సంకీర్తలనకు అర్హుడు అని అర్థం. స్వచ్ఛమైన సంకీర్తనలు అతనికే శోభనిస్తాయి. అనగా దేవుడు ఒక్కడే సంకీర్తించబడుటకు అర్హుడు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం హంద్ అనే పదాన్ని విశ్లేషిస్తూ ఇలా తెల్పిరి: "పొగడ్తకు అర్హత కల్గిన ఒక పుణ్యకార్యమును తలపెట్టినప్పుడు చేయు ప్రశంసను మరియు ఏదేని బహుమానమును తాను ఉద్దేశపూర్వకముగా బహుకరించు దాతను, ఉపకారిని స్మరించుటనే హంద్ అంటారు." మరల ఇట్లనిరి. " అందుకే వాస్తవమైన హంద్ కేవలం అనుగ్రహాలకు, ప్రకాశాలకు నెలువైన మూలస్వభావికుడికి, మరియు ఎలాంటి ఒత్తిడి, అజ్ఞానంతో గాకా, పూర్తి విజ్ఞానంతో ఉపకారం చేయు వారికే ఉచ్చరించబడుతుంది." ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా ఉపకారం చేయువాడు, ఎలాంటి తప్పని పరిస్థితులకు తలొగ్గకుండా అసంఖ్యాకముగా ఉపకారము చేయు మానవునికే నిజమైన పొగడ్తలు చెందుతాయి. మరల వారిట్లనిరి: " హంద్ అనే పద భావం కేవలం సర్వజ్ఞానుడు, దివ్యదృష్టి గల దైవంలోనే మనకు కనిపించును. అతడే ఉపకారి, ఆరంభములో, అంతములో ఉపకారాలన్నియు అతని నుండే సిద్ధించును. ఇహలోకములో, పరలోకములో పొగడ్తలన్నియు కేవలం అతనికే చెందును. అతనికి కాకుండ ఇతరులను సుత్తించినను దాని మూలములు తిరిగి అతని చెంతకే చేరును."

(సేకరణ: ఏజాజుల్ మసీహ్ అనువాదం, పుట 97, ప్రచురణ నజారత్ ఇషాఅతఎ రబ్వా).

అనగా ఒకవేళ ఇతరులను గూర్చి ఈ పదమును ఉపయోగించినచో దీని అర్థం, అతడిని పొగడ్తకు అర్హున్ని చేసింది. లేదా అతడు ఏదో ఒక సత్కార్యము చేసియున్నాడు కావున అతనిని పొగడడం జరుగుతుందని అర్థం. ఇది కూడ అల్లాహ్ తాలా అనుగ్రహమే. అల్లాహ్ తాలాయే అతనికి ఇలాంటి సత్కార్యములు చేయుభాగ్యము కల్పించెను. ఫలితముగా అతడు పొగడబడుచున్నాడు.

అనే పదాన్ని విశదీకరిస్తూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పిరి: " ఒక అధికారము గల, ఉత్తమ స్వభావం గల వ్యక్తి ఏదేని మంచి పని చేసినచో అతనిని గౌరవించాలనే, సత్కారించాలనే ఉద్దేశముతో నోటితో పలుకు పొగడ్తల వచనాలను అంటారు. కాని పరిపూర్ణమైన మాత్రమే కేవలం దేవునికే చెందుతుంది. అన్ని రకాల కు చెందిన వన్నియు అవి కొద్దివైనను, పెద్దవైనను కేవలం అల్లాహ్‌కేయే చెందును. అతడే మార్గ భ్రష్టులైన వారికి సన్మార్గం చూపును. అధమ స్థానంలో ఉన్న వారికి గౌరవం కల్పించును. పొగడ్తించబడు వారందరికన్న ఎక్కువ పొగడ్తింపు వాడు అతడొక్కడే. "

(కరామతే సాదిఖీన్ అనువాదం, పుట 133, ప్రచురణ నజారత్ ఇషాఅత్ రబ్వా)

అనగా పొగడ్తింపబడు వారందరు అతనినే పొగడుచున్నారు. మరల వారు అనే పదానికి అర్థమును తెల్పుచూ ఇట్లు తెల్పిరి: " అనే పదంలో మరొక సూచికము కూడ గలదు. దానిని గూర్చి అల్లాహ్ తాలా ఇలా తెల్పుచున్నాడు. ఓ నా దాసులారా! నా లక్షణాలతో నన్ను గుర్తించుము. నా అద్భుతాల ద్వారా నా గురించి తెలుసుకోనుము. నేను అస్థిరతను కల్గిన వారివలే పొగడ్తించబడు వాడను కాదు. నన్ను పొగుడు స్థాయి అందరికన్న ఎక్కువ మరియు శిఖర స్థాయిలో గలదు. అంతేగాకుండా మీరు ఆకాశంలో, భూమండలంలో ఎక్కడా కూడ నాలో లేని లక్షణాన్ని పొందలేరు. ఒకవేళ నాలో ఉన్నటువంటి స్తుతి లక్షణాలన్నింటిని లెక్కించదలచినచో వాటిని మీరు లెక్కించలేవు. ఒకవేళ ఈ కార్యదీక్షకై నీ ప్రాణమును అర్పించుటకు ప్రయత్నించినను మరియు తమ పనిలో అతి లోతుగా నిమగ్నమయ్యే వారి వలే మీరు నా లక్షణాలను లెక్కించుటలో నిమగ్నమైనచో శ్రద్ధగా ఆలోచించుచుడు!. నాలో లేని స్తుతి లక్షణమేదైనా మీకు కనిపించునా?. నా నుండి నా ఆస్థానం నుండి దూరంగా ఉన్నటువంటి లక్షణాలు మీ అన్వేషణలో మీకు లభించునా?, ఒకవేళ మీరు అలా ఆలోచించినచో వాస్తవానికి వీరు నన్ను గుర్తించలేదని అర్థం. అంతేగాకా మీరు అంధులలో పరిగణింపబడుదురు." (ప్రతి స్తుతి అల్లాహ్‌తాలాకే సౌందర్యమునిచ్చును.) మరల ఇట్లనెను. నిశ్చయముగా నేను నా లక్షణాలతో, అద్భుతాలతో గుర్తింపబడుతాను. నా కుండపోత వర్షపు అనవాళ్ళు నా శుభప్రదమైన మబ్బులతో తెలియును. ఎవరైతే నన్ను సంపూర్ణ లక్షణాలన్నింటికి, అద్భుతాలన్నింటికి సంగముడిగా భావించెదరో, మరియు వారు ఎక్కడ ఏ అద్భుతమును చూసిన కూడ దాని తుది దశ నానుండేనని గ్రహించెదరో, వారికి కనిపించు, వారి ఆలోచనలకు తట్టు ప్రతి వైభవమును, వారి అభిప్రాయములతో కూడిన అద్దంలో కనిపించు ప్రతి దానిని వారు నానుండేనని గ్రహించినప్పుడు అలాంటి వారందరు నా అవగాహణ మార్గములో పయణించుచున్నారని అర్థం. సత్యం వారి వెంటనే గలదు. వారే విజయంను పొందెదరు."

మరల వారు (అ) ఇట్లనెను. " అల్లాహ్ తాలా మిమ్ము సురక్షితముగా కాపాడును గాకా! అందుకే మేల్కొనుము! సర్వశక్తివంతుడైన అల్లాహ్ విశిష్ట లక్షణాలను అన్వేషించుము. అంతేగాకా వివేకవంతుల వలే, పరిశోధకుల వలే, పరిశీలకుల వలే అనగా దూరదృష్టితో ఆలోచించుము. ఎందుకనగా హంద్ లక్షణ అవగాహన కల్గినప్పుడే ఇతర లక్షణాల అవగాహన కల్గుతుంది. లేదా కల్గవచ్చును." మరల ఇట్లనిరి: " శ్రద్ధతో చూడుము, విశిష్టతలోని అన్ని కోణాలను క్షుణ్ణముగా పరిశీలించుము. ఒక అల్పుడు ఎంతగా ఉత్సాహంను కనబరుస్తూ తన కోరికలను తీర్చుకొనుటకు ప్రయత్నించునో అంతగా ఆ జ్ఞానేశ్వరున్ని అంతరంగముగా, బాహ్యముగా అన్వేషించుము. మరల ఇట్లనిరి: నీవు ఆ ఉన్నతమైన స్థాయికి చేరుకున్నచో, అతని సుగందపరిమళాల వాసనను పీల్చుకొన్నచో ఒక రకముగా మీరు అతనిని చేరుకున్న వారగుదురు. ఈ బ్రహ్మ రహస్యపు ద్వారాలు కేవలం మార్గదర్శనం పొందుటకు పరితప్పించు వారిపైనే తెరుచుకొనును. ఇతడే నీ దైవం, ఇతడే నీ ప్రియనేస్తం. స్వయముగా పరిపూర్ణుడు. అన్ని సులక్షణాలకు, పొగడ్తలకు మూలకారకుడు."

(కరామాతే సాదిఖీన్ అనువాదం, పుట 135-137, ప్రచురణ నజారత్ ఇషాఅత్ రబ్వా)

అన్ని పొగడ్తలు, విశష్టతలు లేదా విశిష్టతలకు కావలసిన అర్హతలు అతనిలోనే ఏకమైఉన్నాయి. ఇది అల్లాహ్ తాలా సంకీర్తించబడుటను గూర్చిన అవగాహన. దీనినే మనము పొందవలెను. తద్వారా అల్లాహ్ తాలా ఇతర విశిష్టలక్షణాలను గూర్చిన అవగాహన కూడ మనకు కల్గుతుంది. "

మరల అల్లాహ్ తాలా ఇలా తెల్పుచున్నాడు: అతడు మజీద్, మజద్. చాలా ఘనత గలవాడు. దేవుని ఘనత మనము మానవులని గూర్చి చెప్పుకున్న ఘనత లాంటింది కాదు. వయస్సుపై బడినవారిని కూడ ప్రజలు ఘనుడనే అంటు ఉంటారు. కాని అల్లాహ్ తాలా విషయంలో మాత్రం దీని అర్థమేమనగా, అతడు చాలా సంకీర్తింబడుటకు అర్హుడు, చాలా ఘనత గలవాడు, అతని ఘనత వరకు ఎవరు చేరుకోలేరు. అతని అనుగ్రహ దాటికి హద్దులేదు. అతడు అనుగ్రహిస్తూనే ఉంటాడు, కాని ఏనాడు అలసిపోడు. కావున ఈ సూక్తిని పఠించునప్పుడు అల్లాహ్ తాలా యొక్క ఈ మజద్ లక్షణమును గుర్తుంచుకోవాలి. ముందుగా అతని హంద్ లక్షణపు భావాన్ని ఆ తరువాత అతని మజీద్ లక్షణపు భావాన్ని.

మరల ఇట్లనిరి: అతడు ధీరుడు, అనగా అన్ని శక్తులకు అతడే అధిపతి. శక్తివంతులందరి కన్న అతడే శక్తివంతుడు. అతడు ఓటమిని ఎరుగడు, అతని ఓడించడం అసాధ్యం. గౌరవాలన్ని అతనికే చెందుతాయి. అతని స్థాయిని, విలువలను ఎవరు అంచనా వేయలేరు. అతడు సకల సమస్తాలపై అధిపతి. అతనివలే మరొకరు ఉండరు. ఇది అజీజ్ (ధీరుడు) అనే పదానికి అర్థం.

మరల ఇట్లనిరి: అతడు జ్ఞానేశ్వరుడు. అనగా సమస్తములన్నింటిని గూర్చి అతడు పూర్తి అవగాహన కల్గినవాడు. అనగా గతంలో గతించిన వాటిని గూర్చి, భవిష్యత్తులో బహిర్గతం కాబోవు వాటిని గూర్చి, అతని నుండి ఏదియు

గోప్యముగా ఉండదు. వాటి అన్నింటిని గూర్చిన పూర్తి పరిజ్ఞానం అతని ఆధీనంలోనే గలదు. అందుకే ఇతడు, ఇంతటి అద్భుత గ్రంధమును (పవిత్ర ఖుర్ఆన్‌ను), చివరి ధర్మ శాస్త్రమును అవతరింప జేసిన అద్వితీయ దేవుడు. అతడు అన్ని కాలాలకు కావలసిన అవసరాల జ్ఞానాన్ని అందులో సమకూర్చాడు. కావున నేడు అన్ని రకాల సురక్షితాలు, ఆధిపత్యములు కేవలం వాస్తవరూపంలో దానిని అనుసరించడం వలనే సాధ్యమగును.

మరల ఇట్లనిరి: అతడు పాప పరిహారకుడు. అనగా పాపములను క్షమించు వాడు. అందుకే అతని ముందు మోకరిల్లుచూ పాపములను క్షమించుమని ప్రాదేయపడవలెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విషయాన్ని అనేక చోట్ల ఎంతో స్పష్టముగా వివరించారు. ఎల్లప్పుడు తమ పాపములను క్షమించుమని అతని ముందు ప్రాదేయపడవలెను. ఒక సందర్భమున వారిట్లు తెల్పిరి: మానవునికి లభించు జ్ఞానజ్యోతి తాత్కాలికమైనదే. అనగా ఏ విధమైన ధార్మిక, ఆధ్యాత్మిక జ్ఞానజ్యోతి లభించినను అది తాత్కాలికముగానే లభించును. దానిని శాశ్వతం చేసుకొనుటకు ప్రాయశ్చిత్తము చేసుకోవలెను. మరల ఇట్లనిరి: ప్రవక్తలు ప్రాయశ్చిత్తం చేసుకోవడంలో గల ఆంతర్యం కూడ ఇదే. ఈ విషయాల పట్ల వారు అవగాహన కల్గి ఉంటారు. అందుకే తమ అనుగ్రహించిన దుప్పటిని తిరిగి ఎక్కడ తీసుకొంటాడో అనే ఆందోళన వారిలో ఉంటుంది. మరల ఇట్లనిరి. ప్రాయశ్చిత్తమనగా, నేడు దేవుని నుండి లభించిన జ్ఞానజ్యోతిని కాపాడుకుంటూ ఇంకా అధికముగా పొందుటకు ప్రయత్నించడమే ప్రాయశ్చిత్త మనబడును. ఐదు పర్యాయముల నమాజులే ఆ జ్ఞానజ్యోతిని పొందుటకు ఆధారములు. తద్వారా ప్రతి రోజు విశాల హృదయంతో దేవున్ని ఆర్జించవచ్చు. నమాజ్‌యే ఒక ప్రగతి కారకమని వివేకవంతులే గ్రహించెదరు. ఆవేదభరితమైన, ఆర్తనాదాలతో నిండిన దుఆలతో సల్పు నమాజ్‌లే సర్వ రోగ నివారినిగా నిలుచును.”

(సేకరణ: మల్ఫూజాత్ సంపుటి 7, పుట 124-125, ఎడిషన్ 1985)

అనగా శారీరక , మానసిక రోగాలను నియంత్రించుటకు దుఆయే ముఖ్య ఆధారం. దుఆలలో ప్రాయశ్చిత్తం ఉండవలెను. అప్పుడే అది నమాజ్‌లో భాగమవును. కావున ఈ సూక్తులను పఠించమని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రత్యేకముగా సూచించినచో కేవలం పఠించడానికే పరిమితం కాకుండా ఆచరణాత్మక స్థితిని మేరుగు పర్చుకొనుటకు ప్రయత్నించాలి. ఆపై మనము ఎలా ప్రాయశ్చిత్తము చేసుకోవాలని, ఏ విధముగా తమ నమాజ్‌లను కాపాడుకోవాలని తమను తాము ఎల్లవేళల పరిక్షించుకోవాలి. అప్పుడు మనము సురక్షితముగా ఉండగలము. మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రాయశ్చిత్తంను గూర్చి విశదీకరిస్తూ ఇలా తెల్పిరి: “ ప్రాయశ్చిత్తమనగా, భావ్యాముగా ఎలాంటి తప్పు చేయకుండా, పాపములు చేయునట్టి శక్తులు ఉత్తేజితము కాకుండా చూసుకుంటూ స్వచ్ఛతతో మనస్సులోనే మదన పడుతూ మన్నింపును కోరడం.” అనగా పాపములు తలపెట్టు నటువంటి సందర్భాలు ఎదురు కాకుండా చూసుకోవడం, అలాంటి శక్తులు ఉద్భవించకుండా తగు జాగ్రతలు తీసుకోవడం. మరల ఇట్లనిరి. “ ప్రవక్తల ప్రాయశ్చిత్తంలో గల ఆంతర్యం కూడ ఇదే. వాస్తవానికి వారు అమాయకులే అయినప్పటికి, ఇకపై కూడ అలాంటి పొరపాట్లు జరుగకుండా ఉండుటకు ప్రాయశ్చిత్తం చేస్తుంటారు. సాధారణ మానవులకు ప్రాయశ్చిత్తపు భావం మరొకటి గలదు. తమ ద్వారా జరిగిన తప్పిదాలకు , పొరపాట్లకు వెలువడు దుష్ఫలితాల నుండి అల్లాహ్ తాలా కాపాడవలెను. ఆ పాపాలను క్షమించివేయాలి. ఇకపై కూడ పాపముల నుండి కాపాడమని అర్థం.” మరల ఇట్లనిరి “ ఏది ఏమైప్పటికి మానవుడు ఎల్లప్పుడు ప్రాయశ్చిత్తం చేసుకోవడం చాలా అవసరం. ప్రపంచంలో ఏర్పడే కరువు కాటకాలు, ఆపదలు మొదలుగున్నవి రావడానికి గల కారణం కూడ ప్రజలు ప్రయాశ్చిత్తం చేసుకోవడం కోసమే. (కావున మానవునికి కష్టాలు ఎదురైనప్పుడు, అహ్మదీయులకు సమస్యలు వచ్చినప్పుడు దుఆల వైపు అధికముగా శ్రద్ధ చూపవలెను. ప్రాయశ్చిత్తం వైపు మనస్సును మళ్ళించవలెను. ) ప్రాయశ్చిత్తమనగా కేవలం అస్తఘ్ఫిరుల్లాహ్, అస్తఘ్పిరుల్లాహ్ అని పదే పదే ఉచ్చరించడం కాదు. వాస్తవానికి మాతృభాషేతర పదాలు అయినందున వాటి వాస్తవికత మరుగున పడుతుంది. అరబ్‌లు వీటి భావాలను క్షుణ్ణముగా అర్థం చేసుకోగలరు. కాని మన దేశంలో మాతృభాషేతర పదాలైనందున వాటి వాస్తవికత చాలా వరకు తెలియకుండానే పోతుంది. మేము ప్రతి రోజు కొన్ని వందల సార్లు అస్తఘ్ఫిరుల్లాహ్ ఉచ్చరించామని చెప్పుకుంటారు. వందల సంఖ్యలో లేదా వేల సంఖ్యలో. కాని వారిని వాటి అర్థం ఏమిటని ప్రశ్నించినచో తెలియదని తెల్ల మొఖాలు వేయుదురు. కావున మానవులు తమ హృదయాలలోనే మేము చేసిన పాపాలకు, తప్పిదాలకు శిక్షపడకుండా చూడుమని క్షమాపణలు కోరుకోవడం. ఆపై కేవలం సత్కార్యములు చేయు అనుగ్రహమును ప్రసాదించమని, పాపపు చర్యల నుండి కాపాడమని మదిలోనే కోరుకుంటూ ఉండడం.” మరల ఇట్లనిరి: “ గుర్తుంచుకొనుము. కేవలం పదాలతోనే ఫలితము వెలువడదు. అందుకే అల్లాహ్ తాలా గతంలో చేసిన పాపాలను క్షమించుము, ఇకపై పాపపు పనుల నుండి దూరముంచుము. సత్కార్యములు చేయు భాగ్యమును ప్రసాదించుమని మాతృభాషలో కూడ ప్రాయశ్చిత్తం చేసుకోవచ్చును. ఇదే స్వచ్ఛమైన ప్రాయశ్చితం. అంతేగాని మనస్స తెలియకుండానే కేవలం అస్తఘ్ఫిరుల్లాహ్ అస్తఘ్ఫిరుల్లాహ్ అని ఉచ్చరించడంలో ఏ మాత్రం అర్థం లేదు. మనస్ఫూర్తిగా వెలువడిన దుఆయే దేవుని వద్దకు చేరుకుంటుందని గుర్తుంచుకొనుము. తమ మాతృభాషలో కూడ అధికముగా దుఆలు చేయవలెను. ఫలితముగా హృదయం కూడ ప్రభావితం చెందుతుంది. నాలుక కేవలం మనసాక్షిగా నిలుస్తుంది. అందుకే మనస్సులో ఉత్సాహం కల్గినప్పుడు నాలుక సహకరించినచో ప్రయోజనం చేకూరును. మనస్ఫూర్తిగా వెలువడని దుఆలు వృధాయే. మనస్ఫూర్తిగా వచ్చిన దుఆలే అసలైన దుఆలు. కష్టాలు రాకముందే మానవుడు మనస్ఫూర్తిగా దుఆలు కోరుకున్నచో, ప్రాయశ్చిత్తం చేసుకున్నచో దయామయుడు, కరుణా మయుడైన అల్లాహ్ తాలా ఆ కష్టాలను రాకుండా చూస్తాడు. ” ( అంతేగాని కష్టాలు వచ్చిన తరువాత, బాధలు పడుచున్న సమయంలో దుఆలు చేద్దామని చూడకూడదు. ముందుగానే దుఆలు చేయవలెను. అప్పుడు దయా మయుడు, కరుణా మయుడైన అల్లాహ్ ఆపదలు రాకుండా చూడును.) కాని ఒకవేళ ఆపదులు వచ్చినచో అవి దూరం కావు. ఆపదలు రాక ముందే దుఆలు చేయవలెను. చాలా అధికముగా ప్రాయశ్చిత్తం చేసుకోవాలి. ఫలితముగా కష్టాల సమయంలో అల్లాహ్ తాలా కాపాడును.” మరల ఇట్లనిరి. “ మన జమాఅత్ వారు ఏదేని ప్రత్యేకతను చూపవలెను. ఒక వ్యక్తి బైఅత్ చేసి తమ ఇంటికి వెళ్ళి, తన భార్యతో గతంలో ప్రవర్తించిన విధముగా ప్రవర్తించినచో , తమ పిల్లలతో కూడ గతంలో మాదిరిగానే నడుచుకున్నచో ఇది మంచి విషయం కాదు. బైఅత్ చేసిన తరువాత పురాతన పద్ధతినే, పూర్వపు లక్షణాలనే ప్రదర్శిస్తున్నచో బైఅత్ చేసిన ఏవ ప్రయోజనం?. వాస్తవానికి బైఅత్ చేసిన తరువాత ఇతరులలో, తమ బంధుమిత్రువులలో, పొరుగువారి పట్ల చూపే వ్యవహారి శైలి వలన ఇతడు గతంలో మాదిరిగా కాకుండా నూతనంగా పరివర్తనం చెందాడని వారందరు సాక్ష్యమివ్వవలెను. అందుకే స్వచ్ఛతతో ఆచరించు కార్యముల వలన ఇతరులపై ప్రభావం కలుగునని గుర్తుంచుకొనుము. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిది ఎంత గొప్ప ప్రభావం. ఒకసారి కొందరు అవిశ్వాసులకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం శాపించుచున్నారని అనుమానం వచ్చింది. అందుకు వెంటనే వారు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి మమ్ము శపించకుము అని ప్రాధేయడ్డారు. సత్యవంతుని ప్రభావం తప్పక ఉంటుంది. అందుకే స్వచ్ఛతతో, కేవలం దేవుని ప్రీతి కొరకు ఆచరణలు చేయవలెను. అప్పుడే ఇతరులపై తప్పకుండా మీ ప్రభావం పడును. ”

(మల్ఫూజాత్ సంపుటి 9, పుట 372-374. ఎడిషన్ 1985)

అందుకే ప్రాయశ్చిత్తమొందుటకు దాని (ప్రాయశ్చిత్తపు) వాస్తవికతను తెలుసుకుంటూ, అవగాహనను పెంచుకోవడం తప్పనిసరి. ఆచరణాత్మకతలో మేరుగు ఏర్పచుకున్నప్పుడే దుఆలు, స్మరణములు, ఉచ్చరణలు ప్రయోజనంను చేకూర్చును. ఏదైన చిన్న దుఆను నేర్పండి మేము సర్మించెదమని ప్రజలు ప్రశ్నిస్తుంటారు. ఆ చిన్న దుఆలు కూడ విధులను నిర్వహించినప్పుడే సత్ఫలితాలను ఇస్తాయి. సమయం ప్రకారం నమాజ్‌లు చేస్తున్నచో, క్రమం తప్పకుండా సల్పుచున్నచో, భక్తిశ్రద్ధలతో సల్పుచున్నచో అప్పుడే ప్రయోజనం చేకూర్చుతాయి.

అల్లాహ్ తాలా మరొక విశిష్ట లక్షణము అత్తవ్వాబ్. అనగా అతడు పాశ్చాత్తాపమును స్వీకరించును. తోబహ్ అనే పదానికి గల అర్థమేమనగా, తన పాపములను క్షమించమని కోరుచూ అల్లాహ్‌ను ఆశ్రయించడం. అందుకే మానవుడు నేను ఇకపై పాపములు చేయను, ఇకపై పాపములు చేయకుండా జాగ్రత పడుతాను అనే వాగ్దానముతో అల్లాహ్ సన్నిధిలో మోకరిల్లినచో, అట్టి ఉద్దేశముతో, మనస్పూర్తిగా అల్లాహ్ వైపు వచ్చువారి పాశ్చాత్తాపమును అల్లాహ్ స్వీకరించును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పిరి: జుమా, మరియు పర్వదినాల కన్న అత్యంత అద్భుతమైన, శుభప్రదమైన రోజు ఏమిలో తెలుసా?, నేను ఆ రోజును గూర్చి తెలుపెదను. ఆ రోజు మానవుడు పాశ్చాత్తాపము చెందిన రోజు. అది అన్ని రోజుల కన్న ఎంతో గొప్ప రోజు. అన్ని పర్వదినాల కన్న ఎంతో అద్భుతమైన రోజు. ఎందుకో తెలుసా?, ఎందుకనగా మానవున్ని నరకాగ్నికి గురి చేయునటు మరియు లోలోపల దేవుని కోపానికి కారణమవునటు వంటి పాపపు పనుల నుండి అతడు పరిశుద్ధింపబడును. అతని పాపములు తుడిచి వేయబడును. ఈ విషయమును గూర్చి అల్లాహ్ తాలా ఇట్లు తెలుపెను.- اِنَّ اللّٰهَ یُحِبُّ التَّوَّابِیۡنَ وَیُحِبُّ الۡمُتَطَهِّرِیۡنَ. (అల్ బఖ్రహ్: 223) అనగా,నిశ్చయముగా అల్లాహ్ తాలా పాశ్చాత్తాపము చెందువారితో స్నేహం చేయును, మరియు పరిశుద్ధతను అలవర్చు కొనువారిని ప్రేమించును. ఈ సూక్తి ద్వారా కేవలం తెలియునదేమనగా, అల్లాహ్ తాలా స్నేహం చేయుటకు కేవలం పాశ్చాత్తావము చెందడమే కాకుండా, పాశ్చాత్తాపముతో పాటు పరిశుద్ధతను, పవిత్రతను అలవర్చుకోవడం కూడ నిబంధనయే. అన్ని రకాల చెడుల నుండి మలినాల నుండి దూరముండడం కూడ ఖచ్చితమైన నిబంధన. అలా కానిచో కేవలం తోబహ్ అనే పదాలను పదే పదే ఉచ్చరించడం వలన ఎలాంటి ప్రయోజనం చేకూరదు. కావున ఇలాంటి శుభప్రదమైన దినమున మానవుడు తన చెడు వ్యసనాలన్నింటిని వీడి, అల్లాహ్ తాలాతో స్వచ్ఛమైన సంధిని కుదుర్చుకొని, అతని ఆదేశానుసారం నడుచుకుంటున్నచో, అతనికి తెలియకుండా అతని చెడు పనులకు ప్రతిఫలముగా సిద్ధము చేయబడుచున్న నరకాగ్ని నుండి అతడు కాపాడబడును. ఈ విధముగా అతడు తన ఆలోచనకు తట్టని, మేధస్సుకు చిక్కని, ఊహకందని అద్భుత జీవితమును పొందును.

మరల ఇట్లు తెలిపెను. " ఒక వ్యక్తి ఒక వస్తువు నుండి పూర్తిగా నిరాశ చెందినప్పుడు, ఆ నిరాశ, నిస్పృహలోనే తన లక్ష్యమును చేరుకున్నప్పుడు అతడు ఎంతగా సంతోషించునో ఒక్కసారి నీవు ఆలోచించుము. అతని హృదయం ఒక నూతన జీవితంను పొందును. అందుకే అహాదీస్‌లో కూడ ఈ విషయాన్ని గూర్చి పేర్కొనడం జరిగింది. అహాదీస్ మరియు పూర్వపు గ్రంథాల ద్వారా తెలియు విషయమేమనగా, మానవుడు పాపం అనే మృత్యువు నుండి బయటపడి పాశ్చాత్తాప్తము ద్వారా ఒక నూతన జీవితంను పొందినచో అల్లాహ్ తాలా అతని జీవితం పట్ల హర్షం వ్యక్తం చేయును. మానవుడు పాపముల వలన నలిగిపోవుచు, వినాశనం, మృత్యువు అతనిని నలు వైపుల నుండి చుట్టు ముట్టినప్పుడు, దేవుని ఆక్రోశం అతనిని తినేయాలని చూసినప్పుడు, ఒక్కసారిగా ఆ వ్యక్తి ఆ చెడుల నుండి చెడు చేష్టల నుండి పాశ్చాత్తాప పడుచు దైవుని వైపు మరలడం నిజముగా సంతోషించదగిన విషయం. ఆ సమయం దేవుడు సంతోషించు సమయం. ఆకాశంలో దేవదూతలు కూడ సంతోషిస్తాయి. ఎందుకనగా తన ఏ భక్తుడు కూడ నాశనం కావాలని, శిక్షించబడాలని అల్లాహ్ ఆశించడు. పైగా వాస్తవానికి ఒకవేళ అతని భక్తుడు ఏదేని పొరపాటు చేసినప్పుడు, ఏ విషయంలోనైన బలహీనతను చూపినప్పుడు పాశ్చాత్తాపము చెందుతు తన సన్నిధికి చేరుకోవాలనే అతడు ఆశించును. అందుకే గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటనగా, తన పాపముల నుండి పాశ్చాత్తాపము చెందిన రోజు నిజముగా శుభప్రదమైన రోజు. అన్ని రోజుల కన్న ఎంతో ఉత్తమమైన రోజు అది. ఎందుకనగా అతడు ఆ రోజు ఒక నూతన జీవితంను పొందును. దేవుని సమీపంనకు చేర్చబడును. ఈ ప్రకారముగా చూసినచో మీరు వాగ్దనము చేసిన దినము పాశ్చాత్తాప దినమనబడును. మరియు అల్లాహ్ తాలా వాగ్దనము ప్రకారం స్వచ్ఛతతో పాశ్చాత్తాపము చెందిన వ్యక్తి గత పాపములన్నియు క్షమించబడాడ్డయని నేను విశ్వసించెదను. అంతేగాకా అతడు **అత్తాయిబ్ మినజంబి కమన్ లా జంబ లహు** పరిదిలోకి వచ్చును. ఒకరముగా అతడు ఎలాంటి పాపములు చేయలేదని చెప్పవచ్చును. అందుకై మీరు స్వచ్ఛత, పవిత్రతల వైపు అడుగులు వేయాలనే ఒక నిబంధన గలదని నేను మరల మీకు హెచ్చరిస్తున్నాను. మీరు చేయు పాశ్చాత్తాపము కేవలం పదాలకే పరిమితం కాకుండా ఆచరణల క్రిందికూడ లెక్కించబడవలెను. ఒకరి పాపములు క్షమించబడడం సాధారణ విషయం కాదు. అదొక గొప్ప విషయం. "

మరల ఇట్లనిరి. "చూడండి, మానవులలో ఎవరైనా ఏదైన పొరపాటు చేసినచో దానిని పట్ల గల అసూయ కొన్ని సార్లు కొన్ని తరాల వరకు కొనసాగుతుంది. అవకాశం దొరకినచో ప్రతికారం తీర్చుకోవాలని ఆ వ్యక్తి తరతరాలుగా ఎదురుచూస్తునే ఉంటాడు. కాని అల్లాహ్ తాలా చాలా దయామయుడు, కరుణామయుడు. ఒక పొరపాటుకు ప్రతికారం తీర్చుకోవడం కోసం, నాశనం చేయడం కోసం తరతరాలుగా వేచి ఉండుటకు అతడు మానవుని వలే కఠిన స్వభావం కలవాడు కాదు. ఆ దయా ప్రపూర్ణుడు, కరుణామూర్తి అయినా దేవుడు 70 సంవత్సరముల పాపములను కూడ కేవలం ఒకే ఒక్క కలిమతో క్షమించి వేయును. అతని క్షమాపణలు వృధా అని ఆలోచించకుము. అతడు క్షమించడం ప్రయోజనకరం. లాభాదాయకం. స్వచ్ఛమైన మనస్సుతో పాశ్చాత్తాపము చేసిన వారు తప్పకుండా ఈ ప్రయోజనంతో అనుభూతి పొందెదరు.

(మల్ఫూజాత్ సంపుటి 7, పుట 148-150, ఎడిషన్ 1985)

ఇది స్వచ్ఛమైన పాశ్చాత్తాపము. ఇదే మనలను కాపాడుటకు సహాయపడును. ఒకవేళ ఇలా జరగనిచో అతడు ప్రతికారం తీర్చుకొనుటలో కఠినుడనే విషయాన్ని గుర్తుంచుకొనుము. అనగా మానవుడు అల్లాహ్ తాలా ఆదేశాలకు విలువ ఇవ్వనప్పుడు అతడు శిక్షించును కూడ.

మరల తన గూర్చి ఇలా తెలుపెను. అతడు ధానుడు. అతడు అధికముగా ఇచ్చువాడు. అతడు ప్రయోజనం చేకూర్చుటలో చివరి వరకు ప్రయత్నించును. అతను చేయు ధానములకు ఎలాంటి హద్దు లేదు. ఎందుకనగా అతని వద్ద సర్వం గలదు. అతడు అన్నింటిని ధానము చేయును. ఎందుకనగా అతని నిధులు అనంతం. అల్లాహ్ తాలా ఇట్లు తెలిపెను. నా ఈ విశిష్ట లక్షణాలను దృష్టి యందుంచుకున్నచో నీవు తప్పకుండా నీవు అనుగ్రహం పొందుతూనే ఉంటావు. అతని కన్న మరెవరు కూడ ఇంతటి శక్తిని కల్గి లేరు. మనము ఈ ప్రపంచములో మరియు మరణించిన తరువాత అతని సన్నిదికే చేరుకోవలసి


## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوۡ تَقَوَّلَ عَلَیۡنَا بَعۡضَ الۡاَقَاوِیۡلِ۔ لَاَخَذۡنَا مِنۡهُ بِالۡیَمِیۡنِ۔ ثُمَّ لَقَطَعۡنَا مِنۡهُ الۡوَتِیۡنَ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

**"అల్లాహ్ ప్రమాణము"**

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027

ఉన్నది. చివరికి మనం దేవుని వద్దకే వెళ్ళవలసి ఉన్నదనే ఆలోచన ఉన్నచో సత్కార్యములు ఆచరించుటకు, అతని ఆదేశాలను పాటించుట వైపు శ్రద్ధ కలుగును. మనలో ఈ స్థితి ఏర్పడినప్పుడు అల్లాహ్ తాలా తప్పకుండా మనలను కాపాడును.

మరల రెండవ సూక్తి వైపు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక సందర్భమున మనకు ప్రత్యే శ్రద్ధను చూపించిరి. ఆ సూక్తి ఆయతుల్ కుర్సి. హదీస్‌లో ఈ విధముగా గలదు. హజ్రత్ అబూహురైర (ర) ఇలా ఉల్లేఖించిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పిరి. ప్రతి వస్తువుకు ఒక మూలము ఉంటుంది. పవిత్ర ఖుర్ఆన్ యొక్క శిఖర స్థాయి బఖ్రహ్ అధ్యాయము. అందులో ఒక ప్రత్యేకమైన సూక్తి గలదు. ఆ సూక్తి పవిత్ర ఖుర్ఆన్ యొక్క సూక్తులన్నింటి కన్న విశిష్టమైనది ఆ సూక్తియే ఆయతుల్ కుర్సి.

(సునన్ తిర్మిజి, అబువాబు ఫజాయిలిల్ ఖుర్ఆన్, బాబ్ మా జాఅ ఫి ఫజలిసూరయే బఖ్రహ్ ఆయతుల్ కుర్సి హదీస్ 2878)

ఈ సూక్తి ప్రాముఖ్యతను తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పిరి: "అల్లాహ్ లా ఇలాహ్ ఇల్లాహు అల్ హయ్యుల్ ఖయ్యూమ్ అనగా అతడే ఆరాధ్యుడు, అతడు తప్ప మరెవరు లేరు. అతడే ప్రతి ప్రాణికి ప్రాణదాత, ప్రతి అస్థికి ఆధారం. ఈ సూక్తి యొక్క పద భావం ఏమనగా, కేవలం ఆ దేవుడు ఒక్కడే సజీవుడు, శాశ్వతముగా ఉండువాడు కూడ ఆ దేవుడు ఒక్కడే. కావున అతడే సజీవుడని, అతడే శాశ్వతముగా ఉంటాడని తెలుసుకున్న తరువాత బహిర్గతమయ్యే విషయమేమనగా, అతడు కాకుండా సజీవంగా కనిపించే ప్రతి ప్రాణి కేవలం అతని సజీవత్వం వలనే సజీవంగా ఉన్నారు. భూమ్యాకాశాలలో ఉన్న వన్ని కూడ అతని అస్థిత్వంతోనే ముడిపడి ఉన్నవి. "

(చశ్మ మఅరుఫత్, రూహాని ఖజాయిన్ సంపుటి 23, పుట 120)

మరల ఈ సూక్తిని విశదీకరిస్తూ మరొక సందర్భములో వారు (అ) ఇలా తెల్పిరి: " పవిత్ర ఖుర్ఆన్ అల్లాహ్ తాలా యొక్క రెండు నామములను ప్రస్తావించిన విషయమును ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలి. అల్ హయ్యు, అల్ ఖయ్యూమ్. అల్ హయ్యు యొక్క అర్థమేమనగా, స్వయముగా సజీవంగా ఉండడం, ఇతరులకు జీవాన్ని ప్రసాదించడం. అల్ ఖయ్యూమ్ అనగా, స్వయముగా శాశ్వతముగా ఉండడం, ఇతరుల స్థిరత్వంనకు దొహదపడడం. ప్రతి వస్తువు యొక్క అంతర్గత, బహిర్గతల స్థిరత్వం, జీవం ఈ రెండు లక్షణాలపైనే ఆధారపడి ఉన్నవి. అందుకే హయ్యు అనే పదం అతనిని ఆరాధించాలని కోరుకుంటున్నది. ఈ విషయపు ప్రతిమ సూరహ్ ఫాతిహ్‌లో ఇయ్యాక నఅబుదు లో గలదు. మరియు అల్ ఖయ్యూమ్ ప్రతిమ వ ఇయ్యాక నస్తఈన్‌లో గలదు. హయ్యు అనే పదం ఆరాధనను ఎందుకు కోరుకుంటున్నదనగా సృష్టిని అతడే సృష్టించాడు. కేవలం సృష్టించి వదిలి వేయలేదు. ఉదాహరణకు ఒక భవన నిర్మాణం చేపట్టిన తరువాత ఆ నిర్మాణుడి మరణం వలన ఆ భవనాన్ని ఎలాంటి హాని కలుగదు. కాని మానవునికి అన్ని వేళల దేవుని అవసరం ఉంటుంది. అందుకే అన్ని వేళల దేవున్ని తగిన శక్తినివ్వమని కోరుకోవలెను. దీనినే ఇస్తిఘ్‌ఫార్ అంటారు."

(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 217ఎడిషన్ 1985)

ప్రాయశ్చిత్తము యొక్క అంశంను గూర్చి ముందుగానే క్లుప్తముగా వివరించడం జరిగింది. అల్లాహ్ తాలా యొక్క అనుగ్రహపు కాంతిని ఎల్లప్పుడు పొందుటకు ప్రాయశ్చిత్తము చాలా అవసరం. వాస్తవానికి ఈ ప్రాయశ్చిత్తమే అసలైన ఆరాధన, దీని ద్వారానే శక్తి లభిస్తుంది.

మరల ఆయతుల్ కుర్సిలో గల షిఫాఅత్ (పైరవి) ను గూర్చి వివరిస్తూ మరొక చోట వారు (అ) ఇలా తెల్పిరి. ప్రతి మానవుడు ఇతరుల కోసం చేయు దుఆ కూడ ఒక రకముగా షిఫాఅత్ అనబడును. ఇది ఒక విశ్వాసి విశిష్ట లక్షణం కావలెను. ఎల్లప్పుడు ఈ విధానాన్ని అనుసరించవలెను. వారిట్లు తెల్పిరి: "దేవుని అనుమతి లేకుండా ఎవరు షిఫాఅత్ చేయలేరు. పవిత్ర ఖుర్ఆన్ దృష్ట్యా షిఫాఅత్ అనగా, ఒక వ్యక్తి తన సోదరుని కోసం అతని లక్ష్యము నెరవేరాలని లేదా అతని కష్టం దూరం కావాలని దుఆ చేయడం. కావున పవిత్ర ఖుర్ఆన్ ఆదేశమేమనగా ఒక వ్యక్తి దేవుని ముందు అధికముగా మోకరిల్లుచున్నచో అతని బలహీన సోదరునికి ఆ స్థాయి కల్పించమని దుఆ చేయవలెను. ఇదే అసలైన షిఫాఅత్ అనబడుతుంది. మనము మన సోదరులకు శక్తిని ప్రసాదించమని, వారి కష్టాలను దూరం చేయమని సాధారణముగా దుఆలు చేస్తుంటాము. ఇది సానుభూతిలోని ఒక రకం."


(నసీమే దాఅవత్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 463)

మరల ఇట్లనిరి: " మానవులందరు ఒకే రకమైన శరీరాకృతిని కల్గి ఉన్నందున, వాస్తవానికి షిఫాఅత్ స్వీకరించడం అతని పనియే అయినా మీరు మాత్రం తమ సోదరుల కోసం షిఫాఅత్ చేయము, అనగా వారి కోసం దుఆ చేయగలరు. షిఫాఅత్ నుండి అనగా సానుభూతితో కూడిన దుఆ నుండి దూరం ఉండకుము. ఈ హక్కు పరస్పరం మీ అందరికి గలదు. వాస్తవానికి షిఫాఅత్ అనే పదం షఫఅ నుండి తీసుకోవడం జరిగింది..... కావున మానవుడు పూర్తి సానుభూతితో ఇతరుల ప్రయోజనం చేకూర్చుటలో నిమగ్నమైనప్పుడే షఫి అనబడును. ఇతరుల కోసం కూడ తన కోసం కోరుకున్నట్లుగానే సౌఖ్యంను ఆశించును. షిఫాఅత్ రూపంలో సానుభూతి కల్గనంత వరకు ఏ వ్యక్తి ధార్మికత కూడ పరిపూర్ణం కాదు. వాస్తవానికి ధర్మానికి రెండే రెండు సూత్రములు గలవు. ఒకటి దేవున్ని అభిమానించడం. మరొకటి మానవజాతి పట్ల ఎంతగా అభిమానం చూపవలెననగా, వారి కష్టాన్ని తమ కష్టముగా భావించవలెను. వారి కోసం దుఆ చేయవలెను. దీనిని ఇతర పదాలలో షిఫాఅత్ అంటారు."

(నసీమే దాఅవత్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 464)

ఆయతుల్ కుర్సి పఠించునప్పుడు మానవజాతి కోసం సానుభూతిని కల్గిఉండాలనే ఈ విషయమును గుర్తుంచుకోవలెను.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మనలను ఈ సూక్తిని పఠించమని సూచించినప్పుడు పరస్పరం సానుభూతి అనుబంధాలను ఏర్పచుకోవాలని విశ్వాసులకు ప్రత్యేకముగా సూచించడయైనదని గుర్తించాలి. అదే విధముగా మీలో ప్రతి ఒక్కరు ఇతరుల పట్ల సానుభూతి ఆలోచనలు మీ మనస్సులో ఉండాలని సాధారణ మానవులకు సూచించడమైనదని గుర్తించాలి. కాని దురదృష్టవశాత్తు నేడు ముస్లింలే తోటి ముస్లిం రక్తంను చిందిస్తున్నారు. మరోవైపు మేము పవిత్ర ఖుర్ఆన్ మరియు అహదీస్‌లకు అనుగుణముగా నడుచుకుంటున్నామని వాగ్దానాలు చేస్తుంటారు. ఏది ఏమైనప్పటికి అల్లాహ్ తాలా వాస్తవమైన షిఫాఅత్ హక్కును ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు కల్పించారనే విషయాన్ని గుర్తించాలి. అందుకు సంబంధించిన దృశ్యాలను మనము వారి జీవితంలో కూడ తిలకించాము. ఈ విషయాన్ని తెలియపరుస్తూ హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఒక చోట ఇలా తెల్పిరి. " ఈ ప్రపంచములో షిఫాఅత్‌కు చెందిన కొన్ని దృశ్యాలను చూపించిన వారే పరలోకములో కూడ షిఫాఅత్ చేయువారగుదురు. కావున ఈ ప్రామాణికమును మనము దృష్టియందుంచుకొని హజ్రత్ మూసా (అ) ను అధ్యాయణం చేసినచో, వారు






కూడ షఫి అని నిరూపించబడుదురు. ఎందుకనగా అనేకసార్లు వారు దేవుని శిక్షను తమ దుఆల ద్వారా దూరం చేసిరి. అదే విధముగా మనము హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లంను చూసినచో వారు షఫి అనే విషయం మనకు తేటతెల్లగా కనిపించును. ఎందుకనగా వారి షిఫాఅత్ ద్వారానే పేద అనుచర వర్గీయులు సింహాసనాలపై కూర్చున్నారు. వారి (స) షిఫాఅత్ ప్రభావంతోనే విగ్రహారాధనలు చేయువారందరు ఏకేశ్వరుని ఆరాధకులైనారు. ఈ మార్పుకు సాటి ప్రపంచములో మరెక్కడ లభించదు. వారి షిఫాఅత్ ప్రభావం వలనే నేటికి వారి(స) ను అనుసరించువారు దేవుని నుండి సువార్తవాణులను పొందుచున్నారు. దేవుడు వారితో సంభాషిస్తున్నాడు. కాని మరియమ్మ కుమారుడైన ఈసాలో ఈ ప్రత్యేకతలన్ని ఎక్కడ, ఎందుకు కనిపించును. మన ప్రియతమ నాయకులు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం షిఫాఅత్ వలన మేము పొందు భాగ్యములను మా శత్రువులు కూడ పొందలేక పోవచున్నారు. ఇంతకు మించిన మరోక నిదర్శనం ఎక్కడ లభించును. ఒకవేళ మా శత్రువులు ఈ విషయంలో పోటి పడినచో కొద్ది రోజులలోనే ఫలితము బహిర్గతమవును. ”

(అస్మతే అంబియా, రూహాని ఖజాయిన్ సంపుటి 18, పుట 699-700)

మరల ఆయతుల్ కుర్సి చివరిలో అల్లాహ్ తాలా రెండు విశిష్ట లక్షణాలను గూర్చి గలదు. అనగా అలియ్యున్ అమితమైన వైభవం గలవాడు. అతనిని మించిన వైభవము మరెవ్వరికి లేదు. అతడే భుమ్యాకాశములకు అధిపతి, అతడే మహిమగల వాడు. అతని మహిమ, గొప్పతనం, వైభవం స్థాయికి ఎవరు కూడ చేరుకోలేదు. అతని అశేష వైభవం సమస్తములన్నింటిని ఆవహించి ఉన్నది. అతని దిగ్బంధం, ఆధినపు వలయముల నుండి ఏదియును బయటలేదు.

ఈ సూక్తి చివరి భాగమును విశ్లేషిస్తూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పిరి: దేవుని అధిష్టానం గూర్చి ఈ సూక్తిలో గలదు. وَسِعَ كُرْسِيُّهُ السَّمٰوٰتِ وَالْاَرْضَ وَلَا يَـُٔوْدُهٗ حِفْظُهُمَا وَهُوَ الْعَلِيُّ الْعَظِيْمُ. అనగా దేవుని అధిష్టానములోనే భూమ్యాకాశములు ఇమిడి ఉన్నవి. అతడు వాటినన్నింటిని మోయుచున్నాడు. వాటిని ఎత్తుకోవడం వలన అతనికి అలసట రాదు. అతడు ఎంతో ఎత్తులో గలవాడు. ఎవరి వివేకం అతని అంచుల వరకు కూడ చేరుకోలేదు. అతడు చాలా గొప్పవాడు, అతని గొప్పతనం ముందు మిగితావన్ని వ్యర్థమే. ఇది అతని అధిష్టానపు గొప్పతనం. ఇది కేవలం ఒక సూచన ప్రాయము మాత్రమే. దీని ద్వారా భూమ్యాకాశములన్నియు అతని ఆధినములోనే గలవని చెప్పుటకు ఇదొక ఉదాహరణ. వీటన్నింటిని మించిన గొప్పతనం అతనిది. అతని వైభవపు అవదులను ఎవరు అంచనా వేయలేరు.

(చశ్మ మఅరుఫత్, రూహాని ఖజాయిన్ సంపుటి 23, పుట 118, అనుబంధం)

ఈ అంశమును మనము మన యుందు ఉంచుకొనుచు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సూచన ప్రాయముగా పఠించినచో అతడు అల్లాహ్ తాలా రక్షణలో ఉండును. ఈ సూక్తులను కేవలం పఠించడమే గాకుండా వాటి భావాన్ని కూడ గ్రహిస్తూ వాటిని అనుసరించడం తప్పనిసరి. ఈ సూక్తులను గూర్చి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పిన వివేకంను, విజ్ఞానంను పొందుటకు కూడ ప్రయత్నించవలెను. ఈ విషయాలను పాటించినప్పుడు మానవుడు అల్లాహ్ తాలా దయ వలన అతని రక్షణలో ఉండును. దీనికి అనుగుణముగా జీవితమును జీవించు భాగ్యమును అల్లాహ్ తాలా మనందరికి అనుగ్రహించు గాకా!. (ఆమీన్).

నమాజ్‌ల తరువాత నేనొక జనాజ నమాజ్‌ను చదువించెదను. ఈ జనాజ గౌ॥ ఆబిద భేగం భర్త అబ్దుల్ ఖాదిర్ డాహేరి గారిది. వీరు జనవరి 22వ తేదిన 75 సంవత్సరాల వయస్సులో పరమపదించిరి. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వారి తండ్రి పేరు నియాజ్ ముహమ్మద్ ఖాన్. వారి తండ్రి ప్రభుత్వ ఉద్యోగులు. గతంలో వారు తూర్పు పాకిస్తాన్‌లో (నేటి బంగ్లాదేశ్‌లో) కమిష్నర్‌గా పని చేశారు. కాని వారు అహ్మదీయులు కారు. ఆబిద భేగం గారి తల్లి గారు ఒక్కరే అహ్మదీయులు. వారి సంతానంలో కేవలం ఆబిద భేగం ఒక్కరే అహ్మదియ్యత్‌ను స్వీకరించారు. వీరు 1963వ సంవత్సరములో బైఅత్ చేసిరి. ఆ తరువాత వీరు వసియ్యత్ కూడ చేశారు. వీరి బి.ఏ విద్యాభ్యాసం పూర్తి అయిన తరువాత హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ సాలిస్ (ర) గారే వీరి వివాహం ప్రొఫేసర్ అబ్దుల్ ఖాదిర్ డెహ్రి గారితో చేసిరి. అల్లాహ్ తాలా వారికి 5 గురు కుమార్తెలు, ఒక కుమారుడిని అనుగ్రహించెను. వీరు నవాబ్‌షా పట్టణపు సదర్ లజ్‌నా ఇమాఉల్లాగా కూడ పని చేశారు. సదర్ గా ఉన్నన్ని రోజులు ప్రతి మీటింగ్‌లో వారు ఇతర ప్రాంతాల లజ్‌నా సదర్‌లతో తప్పక సంప్రదింపులు జరుపేవారు. జిల్లాలోని సుదూర ప్రాంతాలలో కూడ పర్యటించేవారు. ఉన్నత కుటుంబానికి చెందిన వారే అయినను సాధారణ జీవితాన్ని గడిపేవారు. పేదవారికి, నిస్సహాయులకు సహాయం అందించేవారు. పేద అహ్మదీయుల గృహాలకు తప్పకుండా వెళ్ళేవారు. జమాఅత్ ప్రచార కార్యక్రమంలో చురుగా పాల్గొనేవారు. నవాబ్‌షా ప్రాంతంలో వారు సుమారు 70 మందికి పైగా ప్రచారం చేసి బైఅత్ చేయించిరి. చుట్టు ప్రక్కల ఉండే పిల్లలకు పవిత్ర ఖుర్‌ఆన్ నేర్పించేవారు. వీరి భర్తకు సింధి భాషలో పవిత్ర ఖుర్‌ఆన్‌ను అనువదించు భాగ్యం లభించినది. వీరి భర్త నవాబ్‌షా పట్టణానికి మరియు జిల్లాకు అమీరుగా బాధ్యతలు చేపట్టిరి. ప్రస్థుతం వారి కుమారుడు అమీర్ జిల్లాగా బాధ్యతలు చేపట్టుచున్నారు. వారి పిల్లలకు ఉన్నత చదువులు నేర్పించారు. ఎంతో ఆరాధన దృక్పథం గలవారు. నిర్భయురాలు, ధైర్యవంతులు. సహనం వహించువారు, కృతజ్ఞతలు తెల్పువారు. సాధారణ జీవితంను ఇష్టపడేవారు. అభిమానం, విధేయత గల మహిళ సభ్యురాలు. జమాఅత్ పట్ల మరియు ఖిలాఫత్ అహ్మదియ్యపట్ల అమితమైన ప్రేమాభిమానాలు గల వ్యక్తి. ప్రతి పనిలో ఖలీఫతుల్ మసీహ్ గారి నుండి మార్గదర్శనం కోరుకునేవారని వారు కుమారుడు వ్రాసాడు. రెండు సంవత్సరాల క్రితం చాలా అనారోగ్యమునకు గురి కాగా, మదువేహ వ్యాధి అధికమైపోయినది. ఫలితముగా వారి కాలును తీసివేసే పరిస్థితి ఎదురైనది. ఆ సమయంలో కూడ ఖలీఫ నుండి అనుమతి రానిదే నేను శాస్త్రచికిత్స చేయించుకోను అని పట్టుపట్టారు. చాల రోజుల వరకు వేచి ఉన్నారు. నా నుండి అనుమతి లభించిన తరువాతయే తన కాలును తీసివేయించుకున్నారు. ఆ తరువాత పరిణామాలను లెక్క చేయలేదు. వీరి విశ్వాస పటిష్టత బైఅత్ తరువాత ఎంతగా వృద్ధి చెందినదనగా, వీరి తల్లి గారు అహ్మదీయులు మరియు వసియ్యత్ కూడ చేశారు, కాని వీరి సోదరులు అహ్మదీయులు కారు. అందుకే వీరి తల్లి గారు మరణించిన తరువాత వీరి సోదరులు వారిని అహ్మదియేతర ఖబరస్తాన్‌లో సమాధి చేయగా వీరు అక్కడి నుండి వారి తల్లి గారి పార్థివ దేహాన్ని బయటకు తీయించి రబ్వా తీసుక వచ్చి, బెహస్తి మఖ్బరాలో సమాధి చేయించారు.

అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ప్రతి పనిలో వివేక వంతముగా నడుచుకునేవారు. ఖాదియాన్ మరియు యు.కే జల్సా సాలానలో క్రమం తప్పకుండా పాల్గొనేవారు.

అల్లాహ్ తాలా వీరిని మన్నించి వీరి పట్ల కరుణా స్వభావంను చూపుగాకా!, వీరి స్థాయిని పెంచునుగాకా!. వీరి సంతానానికి కూడ వీరి సత్కార్యములను కొనసాగించు భాగ్యము చేకూర్చుగాకా!

( ఆమీన్)

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None
మస్రూర్ హొటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

SEELIN TYRE SAFETY SYSTEM
R. Subba Rao
Telengana Distributor
Mob : 9949412352
9492707352
Prevent Punctures For Tyres with Tubes and Tubeless
RS TRADERS
Office : Flat No G-5, Manikanta Paradise
Dwarakanagar, Boduppi, Rangareddy, Telangana - 500 092
E-mail: seelinhyd@gmail.com website: www.seelin.in

**(123వ జల్సా సాలాన ఖాదియాన్ యొక్క సంక్షిప్త నివేదిక. (ప్రారంభ రీత్య 126వ సం॥)**

## అహ్మదియ్య కేంద్రమైన ఖాదియాన్ దారుల్ అమాన్‌లో విజయవంతముగా, శుభప్రధముగా 123వ వార్షిక జల్సా నిర్వాహణ.

**+ 44 దేశాల ప్రతినిధులు, 20,048 మంది అహ్మదీయ సభ్యులు జల్సాలో పాల్గొనడం.**

**తహాజ్జుద్ నమాజ్, పవిత్ర ఖురాఆన్ బోధనలు, దైవనామ స్మరణలతో, ఉలమాల ఉపన్యాసాలతో అలరించిన వాతావరణం.**

**(గత సంచిక తరువాయి భాగం)**

1991 వరకు ఖర్గ్‌జిస్తాన్ సోవియట్ యూనియన్‌లోని ఒక భూభాగంగానే ఉండేది. అనగా రష్యా రాజ్యలాలోని ఒక రాజ్యంగా లెక్కించబడేది. సోవియట్ యూనియన్ అంతమొందిన తరువాత ఖర్గ్‌జిస్తాన్ ఒక స్వతంత్ర దేశముగా వెలుగులోకి వచ్చింది. ఈ దేశంలో 1996 నుండి అహ్మదియ్య జమాఅత్ స్థాపన ప్రారంభమైనది. ఖర్గ్‌జిస్తాన్‌లో జమాఅత్‌ను స్థాపించి నేటికి 21వ సం॥ పూర్తి చేసుకుంది. (అల్ హంద్‌లిల్లాహ్). ఎన్ని రకాల ఆటంకములు ఎదురైనను జమాఅత్ అభివృద్ధి చెందుతూనే ఉంది. ప్రచార ప్రయత్నాలను అడ్డుకోవడం జరుగుతుంది. కాని అల్లాహ్ తాలా సత్య స్వప్నాల ద్వారా మార్గదర్శనం చేస్తున్నాడు. ఆటంకములు ఎదురైనప్పటికి అల్లాహ్ తాలా ప్రజలను సత్యంవైపు ప్రజలను తీసుకరావడంను చూసినచో మా విశ్వాసం పటిష్టమవుతంది. 2015వ సంవత్సరములో మన అహ్మది మిత్రుడు గౌ॥ యూనుస్ జాన్ గారు వీరమరణం (షహీద్ చేయబడిరి) పొందిరి. ప్రస్తుతం పేర్కొనబడుచున్న ఖర్గజిస్తాన్ మరియు పూర్వపు సోవియట్ యూనియన్ అనగా రష్యా దేశంలో ఇస్లాం మరియు అహ్మదియ్య మార్గంలో తన రక్తంను అర్పించువారిలో వీరే ప్రథములు. ఈ ధీనుడు ఈ పవిత్ర నగరంలో , ఈ శుభప్రదమైన జల్సా సందర్భముగా మీ అందరితో చేయు విన్నపం ఏమనగా, అమరుని ప్రతి రక్తపు చుక్క అనేక మంది సహృదయులను, సత్య స్వభావం కల్గినవారిని జమాఅత్‌లో చేర్చుటకు మూలాధారం కావడం కోసం దుఆలు చేయగలరు. అదే విధముగా అల్లాహ్ తాలా అమరుని స్థాయి వృద్ధి చెయుగాకా!. (ఆమీన్). అల్లాహ్ తాలా మమ్ము, మా సంతానాన్ని విశ్వాసంలో వృద్ధి చెందించుగాకా!, కృతజ్ఞతలు.

వీరి పరిచయం తరువాత మొదటి రోజు రెండవ సమావేశం కూడ ముగిసిపోయింది.

**డిసంబర్ 30, 2017. శనివారం.**

**రెండవ రోజు, మొదటి సమావేశం.**

రెండవ రోజునాటి మొదటి సమావేశం గౌ॥ సయ్యద్ తన్వీర్ అహ్మద్ సదర్ మజ్లిస్ అంజుమన్ వఖ్ఫేజదీద్ ఖాదియాన్ గారి అధ్యక్షతన ప్రారంభమైనది. ఆలే ఇమ్రాన్ అధ్యాయపు 103వ సూక్తి నుండి 106వ సూక్తి వరకు గౌ॥ డాక్టర్ ముహమ్మద్ శంషోద్దిన్ గారు పఠణము చేయగా, గౌ॥ తాహిర్ అహ్మద్ తారీఖ్, నాయబ్ నాజిర్ ఇస్లాహ్- వ- ఇర్షాద్ మర్కజియా గారు ఉర్దూ అనువాదంను చదివి వినిపించిరి. ఆ తరువాత గౌ॥ ముర్షిద్ అహ్మద్ డార్ మరియు వారి మిత్రబృందం సయ్యదినా హజ్రత్ ముస్లిహ్ మవూద్ (ర) గారి ఈ క్రింది పద్యంను

دشمن کو ظلم کے برچھی سے تم سینہ دل بر مانے دو
یہ درد رہے گا بن کے دوا تم صبر کرو وقت آنے دو

మధుర స్వరంతో ఆలపించిరి.

సమావేశపు మొదటి ఉపన్యాసం గౌ॥ సయ్యద్ ఆఫ్తాబ్ అహ్మద్ నయ్యర్ ఇంచార్జ్ అహ్మదియ్య మర్కజి లైబ్రరీ ఖాదియాన్ గారు " ప్రవకృత్వ మార్గంలో ఖిలాఫత్ స్థాపన మరియు దాని శుభములు" అనే అంశంపై ఉపన్యసించిరి. వీరు ముందుగా అన్నూర్ అద్యాయపు 56వ సూక్తిని పఠించి, ఇలా ఉపదేశించిరి. అల్లాహ్ తాలా యొక్క పురాతన సాంప్రదాయమేమనగా, మానవజాతికి జీవన విధానపు సరైన మార్గమును చూపించుటకు అన్ని కాలలలో అవతారులను అవతరింపజేసెను. ఈ ప్రవక్తలు, సందేశహరులందరు పవిత్ర ఖుర్ఆన్ ఆదేశానుసారం **ఇన్ని జాఇలున్ ఫిల్ అర్జి ఖలీఫా** దేవుని ప్రతినిధులుగా, ఖలీఫాలుగా అవతరించెదరు. ఈ దేవుని అవతారులు నిష్టాపరత, దైవభక్తితో కూడిన ఒక సమాజానికి పునాది వేసి ఈ లోకం నుండి వెళ్ళిపోవుదురు. ఆ తరువాత వెంటనే అల్లాహ్ తాలా వారి లక్ష్యసాధన, ఉద్దేశములను సంపూర్ణము చేయుటకు ప్రవకృత్వ విధానంపై నడుచు ఖిలాఫత్ వ్యవస్థను ప్రారంభించును. వాస్తవవానికి అది ప్రవక్తృత్వంనకు పరిపూర్ణత. ఈ విషయాన్ని గుర్తిచేయుచూ హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధముగా తెల్పిరి. **మా మిన్ నభువ్వతిన్ ఖత్తు ఇల్లా తబిఅతహా ఖిలాఫతున్** (కన్‌జుల్ ఆమాల్, సంపుటి 3, పుట 119). అనగా ప్రతి ప్రవక్తృత్వం తరువాత ఒక ఖిలాఫత్ వ్యవస్థ కొనసాగుతుంది. ఈ సందర్భమును పురష్కరించుకొని వారు మరొక హదీస్‌ను కూడ ప్రస్తావించిరి. ఆదేమనగా, అల్లాహ్ తాలా కోరునంతకాలం మీలో ప్రవక్తృత్వం ఉండును, ఆ తరువాత దానిని ఎత్తివేసి ప్రవక్తృత్వ విధానంపై నడుచు ఖిలాఫత్ వ్యవస్థను స్థాపించును. మరల అల్లాహ్ తాలా కోరునంత వరకు ఈ పరంపర ఉండును, తదుపరి దీనిని కూడ అతడు ఎత్తివేయును, ఆ తరువాత అతని ఆకాంక్ష మేరకు కష్టాల కడలికి గురి చేయు రాజుల పాలన ప్రారంభమగును, చివరికి దేవుని కరుణా స్వభావం ఉత్తేజమవును. ఆ దౌర్జన్య పాలనను అంతమొందించును. ఆ తదుపరి మరల ప్రవక్తృత్వ విధానంపై కొనసాగు ఖిలాఫత్ వ్యవస్థ ప్రారంభమగును. ఆ తరువాత హుజూర్ (స) మౌనం వహించిరి."

(మస్నద్ అహ్మద్ బిన్ హంబల్.)

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించిన తరువాత ప్రవక్తృత్వ విధానంపై కొనసాగు ఖిలాఫత్ వ్యవస్థ ప్రారంభమైనది. కాని ఖిలాఫత్ యొక్క భాగ్యమును అనాటి ముస్లిం సమాజం అవమానించి నందున ముస్లిం సమాజం నుండి అల్లాహ్ తాలా ఈ అద్భుత భాగ్యమును ఎత్తివేసెను. ఆ తరువాత కేవలం నామ మాత్రపు ఖిలాఫత్ వ్యవస్థ కొనసాగింది. తుర్కి ప్రభుత్వంగా మరియు ఉస్మానియా ఖిలాఫత్‌గా ప్రాచుర్యం పొందిన ఈ నామ మాత్రపు ఖిలాఫత్ వ్యవస్థ కూడ చివరి ప్రాణాలతో కొట్టు మిట్టాడుచుండగా దేవుని దయా స్వభావం ఉత్తేజితమై, వ్యతిరేకతల ప్రవాహపు దాటిలో, శత్రువుల విఫలయత్నాలలో మునిగిపోవుచున్న ఇస్లాం నావను కాపాడుటకు, ఇస్లాం పూర్వపు వైభవాన్ని మరల పున:స్థాపించుటకు అల్లాహ్ తాలా ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆధ్యాత్మిక కుమారుడైన హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాన్‌ను మసీహ్ మౌవూద్ (అ)గా అవతరింప జేసేను. వీరి ద్వారా ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసిన భవిష్యవాణి ప్రకారం ప్రవక్తృత్వ విధానంపై కొనసాగు ఖిలాఫత్ వ్యవస్థ మరల ప్రారంభమైనది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పరమపదించిన తరువాత చేయబడిన వాగ్దానమనుసారం సజ్జనులందరు ఏకమై మే 27, 1908న హజ్రత్ మౌల్వీ హఖీం నూరొద్దిన్ (ర) గారి హస్తముపై బైఅత్ చేయగా, ఈ విధముగా దేవుని రెండవ అద్వితీయ శక్తి ప్రదర్శితమైనది. ఫలితముగా అహ్మదియ్య జమాఅత్ ఖిలాఫత్ శుభములతో ప్రయోజనం పొందసాగింది. ఇస్లామీయ ఖిలాఫత్ యొక్క ఈ అద్భుతమైన శుభమును గూర్చి అల్లాహ్ తాలా **వల యుమక్కినన్న లహుం దీనహుం** లో తెలుపెను. నేటి కాలంలో ముసల్మానులలో అనేక సంస్థలు, జమాఅత్‌లు, పటిష్ట ప్రభుత్వాలు ఉన్నప్పటికి, కాలనుక్రమంలో ఎదురయ్యే విపత్తులను ఎదుర్కొనుటలో అందరు విఫలులైనారు. పైగా అనేక సమస్యలతో సతమతమైపోతున్నారు. కాని అందుకు భిన్నముగా చూసినచో అహ్మదియ్య ఖిలాఫత్ ద్వారా ప్రపంచమంతట ఇస్లాం ప్రచారంతో పాటు, విద్యా, విజ్ఞాన శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తూ ఒక మహత్తర విప్లవాన్ని సృష్టిస్తుంది.

ఈ సమావేశపు రెండవ ఉపన్యాసం ఎడిష్నల్ నాజిర్ ఆలా జునూబి హింద్ మరియు నాజిర్ తాలిమ్ ఖాదియాన్‌గా బాధ్యతలు చేపట్టుచున్న గౌ॥ సిరాజ్ అహ్మద్ గారు " హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి విశ్వాస భరితమైన కార్యక్రమాలు మరియు మన బాధ్యలు" అనే అంశంపై ఉన్యసించిరి. వారు తమ ఉపన్యాసమును ఈ విధముగా ప్రారంభించిరి. మన జీవిత లక్ష్యం కేవలం **సమిఅనా వ అతఆనా** అని మనము అనేక సార్లు విన్నాము. అనగా ఆలకించుము, ఆచరించుము.

ఖులఫాయే రాషిదీన్‌ల ఉపదేశాలను, సాంప్రదాయలను అనుసరించుటకు ప్రయత్నించుమనని ఆ౹ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పిరి. కావున ఈ విషయంను గూర్చి హదీస్‌లో ఈ విధముగా పేర్కొనడం జరిగింది. దైవభీతిని కల్గి యుండుము. ఆలకించుము, ఆచరించుము. ఒకవేళ నీ అధికారి హబ్షి బానిసయే అయినను. ఎందుకనగా, రాబోవు కాలంలో నా తరువాత మీలో జీవితం పొందువారు అనేక విభేదాలను చూసెదరు. అట్టి సున్నితమైన కాలంలో మీరు నన్ను మరియు నా నుండి మార్గదర్శనం పొందిన ఖలీఫాల సాంప్రదాయమును అనుసరించుము. దానిపైనే స్థిరముగా ఉండుము.

(మస్నద్ అహ్మద్)

వర్తమాన ఖలీఫా మనకు ఒక ఆదర్శం అనే విషయాన్ని మనందరికి తెలుసు. దేవుని ప్రీతిని పొందుటకు ఖలీఫా ఆదేశానుసారం నడుచుకోవడం తప్పనిసరి. ఎందుకనగా ఖలీఫా దేవుని ప్రతినిధి అనబడును. రసూలుల్లాహ్ సల్లల్లాహ్ అలైహి వసల్లం మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంల జీవన విధానాన్ని ఏవిధముగా అనుసరించాలి అనే విషయాన్ని వర్తమాన ఖలీఫాయే మనకు సూచించును. నేటి ఐదవ ఉత్తరాధికారి శుభప్రదమైన కాలంలో హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ ఖామిస్ గారి విశ్వాస భరిత జీవన విధానాలు మనకు ఆబిద్ ఖాన్ గారి డైరి నుండి కోకొల్లలుగా లభించును. వర్తమాన ఖలీఫాను ఏ విధముగా అనుసరించవచ్చునని, వారి పట్ల ఏ విధముగా అభిమానాన్ని పెంచుకోవచ్చు?నని హుజూర్ అఖ్దస్‌ను ఒకసారి ప్రశ్నించగా, అందుకు హుజూర్ అన్వర్ గారు ఇట్లు సమాధానమిచ్చిరి. వర్తమాన ఖలీఫా గారి ఉపదేశములను ఎంతో శ్రద్ధతో ఆలకించాలి. అందరి కన్న ఎక్కువగా ఖలీఫాను ప్రేమించవలెను. అప్పుడే వర్తమాన ఖలీఫ పట్ల అభిమానం చూపించడంలో, వారి ఆదేశానుసారం ఆచరించుటలో ప్రగతి సాధించ వచ్చును. మరల హుజూర్ అన్వర్ ఇలా తెల్పిరి: ఏదేని విషయంలో తుది నిర్ణయం తీసుకొనుటకు ముందు నేను అల్లాహ్ తాలా సన్నిదిలో మొకరిల్లుతాను. నా బలహీనతల పట్ల ప్రాయశ్చిత్తం చేసుకొంటాను. ఆ తరువాతయే తుది నిర్ణయం తీసుకుంటాను.

ఈ సమావేశపు మూడవ ఉపన్యాసం గౌ౹౹ మౌలాన అస్ఫంద్‌యార్ మునీబ్ గారు తారిఖే అహ్మదియ్యత్ శాఖ ఇంచార్జ్ గారు " హజ్రత్ ఇమామ్ హుస్సేన్ (ర) జీవిత చరిత్ర మరియు హజ్రత్ మౌల్వీ అబ్దుర్రహ్మాన్ (ర) ఆఫ్ అఫ్గనిస్తాన్ జీవిత చరిత్ర " అనే అంశంపై ఉపన్యసించిరి. వారు ముందుగా అహజాబ్ అధ్యాయపు 24వ సూక్తిని పఠించిన తరువాత వారు ఇలా ఉపన్యసించిరి. కర్బల వీడితులు, అమరుల నాయకులు, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మనుమడు మరియు హజ్రత్ ఫాతిమా, అలిల హృదయపు ముక్క అయినటు వంటి హజ్రత్ ఇమాం హుస్సేన్ (ర) జననంనకు పూర్వమే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పిన తల్లి హజ్రత్ ఉమ్మే ఫజల్ గారు ఒక సత్య స్వప్నమును ఈ విధముగా చూసిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పావనమైన శరీరపు ముక్క ఒక్కటి వారి ఒడిలో వచ్చిపడింది. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఫాతిమకు కుమారుడు జన్మించునని, అతనిని నీవు పెంచుకుంటావని వారి పిన తల్లికి ఆ స్వప్నమునకు అర్థం తెల్పిరి. దాని ప్రకారమే ఆ ప్రవక్తృత్వపు తోటలో హిజ్రి 4వ సంవత్సరపు షహబాన్ మాసపు 5వ రోజున ఒక పుష్పం వికసించినది. దాని పరిమళం సత్యత, నిదర్శనం, ధైర్యం, నిర్ణయ పటిష్టత, విశ్వాసం, ఆచరణ, త్యాగము, విధేయత మొదలైన లోయలలో అనంత కాలం వరకు పరిమళిస్తూనే ఉండును.

సయ్యదినా హజ్రత్ హుస్సేన్ (ర) ఎంతో సుందరముగా ఉండేవారు, రూపు రేఖలలో వారి తాతగారిని (హుజూర్ (స)ను) పోలి ఉండిరి. హజ్రత్ హుస్సేన్ (ర) తమ పూర్వికుల నుండి జన్మతా సేకరించిన ఎన్నో సుగుణాలతో పాటు ధైర్యమనే రత్నమును కూడ వారసత్వంగా పొందిరి. వీరు అత్యంత ధైర్యవంతులైన హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గారి కుమార్తే కుమారులు, జుల్ఫికార్ అలి ముర్తజా గారి సుపుత్రులు. కావున మూడవ ఖలీఫా గారి సమయంలో మదీన పట్టణంపై కొందరు ద్రోహులు ఆక్రమణ దాడులు జరిపినప్పుడు హజ్రత్ హసన్ మరియు హుస్సేన్ (ర) లే ఖలీఫా భవనం ద్వారం ముందు ఒరలో నుండి తీసిన ఖడ్గం చేతబూని మూడవ ఖలీఫాను రక్షించుటకు నిలబడి యుండిరి.

హిజ్రి 51వ సంవత్సరములో హజ్రత్ అమీరే ముఆవియా తన తరువాత రాజ్యాధికారాలను చేపట్టుటకు తన కుమారుడైన యజీద్‌ను నాయకుడిగా నియమించెను. ఆపై ప్రజలకు రాబోవు రోజులలో ఇతని ఖిలాఫత్ మరియు అధ్యక్షతను స్వీకరిస్తున్నట్లుగా నేడే ఇతని బైఅత్ చేయండని సూచించెను. హజ్రత్ హుస్సేన్ (ర) ఈ విధానాన్ని ఖలీఫ ఎన్నికల విధానానికి భిన్నమైనదని పేర్కొనుచు అతని బైఅత్ చేయుటకు నిరాకరించిరి. అదే విధముగా యజీద్ బైఅత్ పట్ల సమ్మతంలేని కూఫా ప్రజలకు ఈ విషయం తెలియగానే వెంటనే వారు సుమారుగా 20వేల లేఖలను హజ్రత్ హుస్సేన్ (ర)కు "మీరు మా పట్టణమునకు రండి!, మేము మిమ్ము అనుసరించెదము, ఆచరాంచెదము." అని వ్రాసిరి. అందుకు హజ్రత్ హుస్సేన్ (ర) ముస్లిం బిన్ అఖీల్‌ను కూఫాకు పంపిరి. ప్రజలు ఎంతో ఉత్సాహంతో వారిని కలుసుకొనుటకు మరియు బైఅత్ చేయుటకు వచ్చుచుండిరి. ఈ దృశ్యంను చూసిన అఖీల్ మీరు ఎలాంటి సంకోచం లేకుండా రాగలరని లేఖ వ్రాసెను. అందుకు హజ్రత్ ఇమాం హుస్సేన్ (ర) తన కుటుంబ సభ్యులతో 8 జిల్ హజ్జ్ హిజ్రి 60వ సంవత్సరం మక్కా నుండి కూఫాకు బయలుదేరిరి. ఈ విషయమంత యజీద్‌కు తెలియగానే అధికారం ఎక్కడ చేజారిపోతుందో అనే భయం అతనిలో కల్గినందున ఈ విషయమును అతడు ప్రమాదంగా భావించెను. అందుకే అతడు వెంటనే ఉబేదుల్లాహ్ బిన్ జియాద్‌కు కూఫా యొక్క అధికారిగా నియమించెను. అతడు వెంటనే కూఫాలో ఉన్న అఖీల్‌ను మరియు అతని సహాయకులందరిని హతమార్చెను.

హజ్రత్ హుస్సేన్ (ర) బృందానికి సఅల్బియా ప్రాంతానికి చేరుకున్న తరువాత ఇంతటి ఘోరమైన సమాచారం అందింది. దు:ఖములో కూరుకపోయినా ఈ బృందం జి హుష్మ్ అనే ప్రాంతానికి చేరుకోగానే హుర్ బిన్ యజీద్ సైన్యం ఈ బృందాన్ని చుట్టుముట్టింది. మిమ్ములను బందీలుగా చేసి జియాద్ కుమారులకు అప్పగించాలని మాకు ఆదేశమివ్వబడినదని హుర్ తెలిపెను. అందుకు హజ్రత్ హుస్సేన్ (ర) వ్యతిరేకించినను హుర్ తన ముట్టడిని కొనసాగిస్తూనే వచ్చెను. ఆపై కూఫా ప్రజలను కర్బల మైదానంలో అడ్డుకొనెను. ఈ సంఘటన మొహర్రం 2వ తేది మరియు హిజ్రి 61వ సంవత్సరమున జరిగింది. మొహర్రం 3వ తేదిన ఉమ్రూ బిన్ సఅద్ 4వేల సైన్యంతో కర్బల చేరుకొనెను. ఉమ్రూ కర్బల చేరుకోవడంతోనే ఇబ్నే జియాద్‌కు అల్లాహ్ తాలా యుద్ధ వాతవరణంను చల్లబర్చెనని సందేశం పంపెను. కాని దురదృష్టమేమనగా ఇబ్నే జియాద్ ముందుగా బైఅత్ చేయమని ఒత్తిడి చేసెను. ఆ తరువాత మొహర్రం 7వ తేదిన బృంద సభ్యులకు నీటిని నిలిపివేయమని ఆదేశించెను. ఫలితముగా ఫరాత్ నది నీటిని హజ్రత్ హుస్సేన్ (ర) బృందం ముట్టుకోకుండా అడ్డుకొనసాగిరి. అయినా కూడ ఈ దౌర్జన్యం, దుష్టత్వం హజ్రత్ ఇమాం హుస్సేన్ (ర) బృంద సభ్యులలో ఏ ఒక్కరిని ప్రాధేపడునట్లు చేయలేదు. అంతేగాకా " కూఫా ప్రజలకు ఖలీఫాను ఎన్నుకొనే హక్కు గలదు. ఏ కుమారుడు కూడ తన తండ్రి తరువాత అధికారం చేపట్టు అర్హతను కల్గి ఉండడు. " అనే సిద్ధాంతం నుండి తప్పుకొనునట్లు కూడ చేయలేదు.

చివరికి మొహర్రం 10వ తేదిన 70 మంది కన్న ఎక్కువ సంఖ్యలో నిరాయుధులై ఉన్న హజ్రత్ హుస్సేన్ (ర) బృందాన్ని అశ్వదళంతో కూడిన యజీద్ సైన్యం అతి కిరాతకంగా, కౄరంగా కర్బలా మైదానంలో రక్తంను ప్రవహింపజేస్తూ వారిని హతమార్చిరి. హజ్రత్ హుస్సేన్ (ర) సోదరుడు, సోదరుని కుమారుడు, తన యువ కుమారుడు ఒకరి తరువాత మరొకరు వరుసగా ప్రాణాలు అర్పించసాగిరి. సాయంకాలం వేళ దౌర్జన్యులు నలువైపుల నుండి వారిని ముట్టడించిరి. వారిలో ఒకరు విల్లులో గల బాణంతో హజ్రత్ హుస్సేన్ (ర) నొసలుపై కొట్టగా, వారి (ర) ముఖం గాయమైనది. మరొకరు ఖడ్గంతో దాడిచేయగా వారి చేతులు, భుజాలు గాయాలైనాయి. ఆ తరువాత వరుసగా దాడులు చేయసాగిరి. చివరికి వారు గాయాలపాలై కర్బలా మైదానంలో క్రిందపడిపోగా ఒక దుష్టుడు ముందుకు వచ్చి వారి పవిత్రమైన శరీరం నుండి తలను వేరుచేయగా వారు అమరులైరి.

ఈ త్యాగాల పరంపర అరబ్‌లో గల ఎడారి ప్రాంతములోని కర్బలా నేల నుండి అనేక కాలల పాటు, అనేక ప్రాంతాలను ప్రయణించి చివరికి నేటి చివరి వర్గీయుల కాలంలో కాబూల్ నేల వరకు చేరుకుంది. జూన్ 20, 1901వ సంవత్సరమున దయామయుడైన దేవుని దాసుడు కాబూల్‌కు చెందిన అబ్దుర్రహ్మాన్ గారు దైవ మార్గంలో తన ప్రాణంను అర్పించి చివరి కాలపు వర్గీయులలో మొదటి అమరుడిగా ఖ్యాతి గడించిరి. **(రాబోవు సంచికలో)**

( 12 వ పేజి తరువాత చదువుము)

, నీవు కూడ వీరిని ప్రేమించుమని దుఆ చేసేవారు.

(సునన్ తిర్మిజి: )

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ (ర) ఉల్లేఖనం ప్రకారం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చిరి. అక్రిమూ అవ్‌లాదకుం వ అహ్సినూ అబాకుం అనగా మీ పిల్లలను గౌరవించుము వారితో మర్యాధగా ప్రవర్తించుము. అదే విధముగా వారికి ఉత్తమ బుద్దులు నేర్పించుము.

(సునన్ ఇబ్నే మాజా...................)

యుద్ధ సమయాలలో పిల్లలకు కష్టము కల్గించుటను, వారిని హతమార్చుటను నిషేదించిరి.

**బానిసల వ్యాపారము:**

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తగా ప్రకటన చేసినతరువాత వారు (స) ముందుగా బానిసలతో మృదువుగా, కటాక్షస్వభావంతో ఉండవలెనని బోధించిరి. అంతేగాకా హుజూర్ (స) ప్రవక్తుత్వ ఆరంభ కాలంలోనే పవిత్ర ఖుర్‌ఆన్ బోధనల ఆధారముగా బానిసలకు పూర్తి స్వేచ్చను కల్పించడము ఒక పెద్ద పుణ్యమని ఉద్యమమును ప్రారంభించిరి. ఈ ఉధ్యమము అరబ్ బానిసలై చాలా తీవ్ర ప్రభావాన్ని చూపింది. వారు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను జగత్తు దయాసాగరుడుగా, తమవిముక్తి కారకులుగా భావించసాగిరి. ఈ కారణము వలనే ఆ బానిసలలో మరియు బలహీనులలో ఇస్లాం ఎంతో వేగంగా విస్తరించడం జరిగింది. ఈ విధముగా ఇస్లామీయ ఆదేశాలు అవతరిస్తుండగా బానిసల పరిస్థితి మేరుగు పడసాగెను. మరియు వారికి ఒక పటిష్టత కూడ ఏర్పడసాగెను. ఈ బానిసల శ్రేష్టుని (స) ద్వారము ముందు అన్ని వేళలో వీరు పడిగాపులు గాచేవారు. చివరికి ప్రాపంచికముగా వెనుకబడిన మరియు హీనముగా భావించబడిన ఈ జాతి వారు దేవుడి దృష్టిలో రజియల్లాహు అల్లహు అనుహు వ రజూ అనుహు అను భిరుదుతో సత్కరించబడిరి.

హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం బానిసత్వపు అసమంజస మరియు హింసాత్మాక పద్దతులను నిషేదించిరి. మరియు ఆచరణకు యోగ్యమైన మరియు ప్రయోజనకరమైన పద్దతులను అనుసరించసాగిరి. హుజూర్ (స) బానిసల జీవితమును చక్కదిద్దుటకు, వారి స్వేచ్చకు సంబంధించిన ఆదేశాలను కూడ జారి చేసిరి. ఈ విధముగా హుజూర్ (స) ప్రగాఢ బోధనలను, వారి ఆచరణాత్మక స్పూర్తిని ముస్లింలు కూడ ఆచరిస్తూ బానిసలకు స్వేచ్చ కల్గించుటలో పాల్గొన్నారు. ఫలితముగా అతి తక్కవ కాలంలోనే బానిసలను కూడ సాధారణ పౌరులతో సమానత్వం లభించింది. వారికి లభించిన హక్కుల వలన వారు కూడ ఇతరులతో సమానంగా అన్ని రంగాలలో నిల్చున్నారు. ప్రళయ కాలం వరకు హుజూర్ (స) బానిసలు మరియు వెనుకబడిన జాతుల కొరకు నిజమైన ఒక గొప్ప ఉపకారిగా నిలిచారన్న విషయమును నిస్సంకోచముగా అంగీకరించవచ్చును.

హుజూర్ (స) బానిసల స్వేచ్చ, ప్రతిష్ట, వారి ఆత్మాభిమానం, గౌరవం పట్ల తీసుకోవలసిన శ్రద్ధను గూర్చి వారి హక్కుల పరిరక్షణ కోసం వారిని సంతోషపెట్టడం కోసం, వారితో ఉత్తమ రీతిలో వ్యవహరించుటకై పవిత్ర ఖుర్‌ఆన్ బోధనల రూపంలో అన్ని రకాల ఆజ్ఞాలను, ఆదేశాలను జారి చేశారు. వాటన్నింటిని ఇక్కడ ప్రస్తావించడం కష్టతరమే అయినను వాటిలో కొన్నింటిని నేను మీ ముందు ప్రస్తావించెదను.

హజ్రత్ అనస్ (ర) ఇలా ప్రస్తావించిరి. వారికి 10 సంవత్సరాల పాటు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం కు సేవ చేసుకొను భాగ్యము లభించింది. నేను హుజూర్‌కు సేవ చేయుటకు వచ్చినప్పుడు చిన్న పిల్లవాడిని. కావున హుజూర్ (స) ఆశించిన విధముగా నేను సరిగా సేవ చేసేవాడిని కాదు, అయినా కూడ హుజూర్ (స) ఏ విషయంలో ఏనాడు కూడ నన్ను ఉఫ్ కూడ అనలేదు. నీవు ఈ పని ఎందుకు చేశావని ఎన్నడు మందలించలేదు. పైగా నీవు ఈపని ఎందుకు చేయలేదని ఏనాడు ప్రశ్నించలేదు.

ఒక ప్రస్తావనలో హుజూర్ (స) ఇలా ఉపదేశించిరి. నీ సేవకుడు నీకు సోదరుడి లాంటి వాడు, దేవుడు అతడిని నీకు అనుబంధీకుడిగా చేశాడు. కావున ఒక సోదరుడు, అతనికి అనుబంధముగా ఉన్నప్పుడు తాను స్వయముగా భుజించు ఆహారములో నుండి అతడికి తినిపించవలెను. తాను ధరించుటకు ఇష్టపడు దుస్తువులను అతడికి తొడిగించవలెను. అతడి శక్తికి మించిన పనిని అతడికి అప్పగించినచో ఆ పనిలో అతడికి సహాయమును అందించవలెను.

(బుఖారి కితాబుల్ ......

ఒకసారి హజ్రత్ అబూ మసూద్ (ర) తన బానిసలను ఏదో విషయంపై కొట్టగా మన కృపాశీలుడు (స) ఆగ్రహముతో ఇలా ఉపదేశించిరి. ఓ అబూ మసూద్ ! నీ బానిసపై నీకు గల శక్తికన్న నీ దేవుడికి నీపై ఎక్కువ శక్తి గలదు. ఫలితముగా అబూ మసూద్ (ర) ఆ బానిసకు వెంటనే తన ఆధినము నుండి విముక్తి కల్గించెను. అప్పుడు హుజూర్ (స) ఇలా తెల్పిరి: ఒకవేళ నీవు ఈ విముక్తిని కల్గించనిచో నరకపు అగ్ని నీ నోటిని దహించివేసేది.

(ముస్లిం, కితాబుల్ ఈమాన్)

అదే విధముగా హజ్రత్ అబూహురైర కథనము ప్రకారము ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉపదేశించేవారు. ఒక ముస్లిం ఏవరైన బానిసకు స్వేచ్చను కల్పించినచో అల్లాహ్ తాలా అతనికి నరకం నుండి విముక్తి లభింపజేయును.

(బుఖారి కితాబుల్ , ఈమాన్.......)

హుజూర్ (స) కేవలం బానిసత్వం నుండి స్వేచ్చ కల్పించడమే గాకుండా వారు తమ యజమానుల పని పూర్తి చేసిన తరువాత స్వతాహగా మరొక చోట పని చేసుకునే స్వాతంత్రమును కూడ కల్పించెను. అదే విధముగా యజమానికి ఎవరు వారసులు లేని పక్షంలో బానిసలను వారసులుగా నిర్ణయించడం జరిగింది. అదే విధముగా వారికి చదువుకునే హక్కును కూడ కల్పించిరి.

హుజూర్ (స) తమ చివరి క్షణాలలో వీలునామ వ్రాయించునప్పుడు కూడ బానిసలతో సులక్షణముగా వ్యవహరించుమని, వారి హక్కులను చెల్లించు విషయంలోగల ఆదేశాలన్నింటిని గుర్తు చేశారు. ఒక ప్రస్తావనంలో ఈ విధముగా గలదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పుక్కిలించు సందర్భముగా వారు తమ పవిత్ర నాలుక ద్వారా వినిన తుది పలుకలు ఏమనగా, నమాజులు మరియు బానిసల గురించి నేను బోధించిన విషయాలను విస్మరించకుము.

(ఇబ్నే మాజా ............)

పైన తెల్పిన హదీసుల ద్వారా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తీసుకొచ్చిన విద్య ద్వారా బానిసల పట్ల సంపూర్ణ స్థాయిలో సత్ప్రవర్తన మరియు అనంత కటాక్షము మరియు వారి మేలు, వారి శ్రేయస్సు మరియు సంస్కరణ స్థితి గతులు గురించి తెలుపడమే గాకుండా ముస్లింలు తమ బానిసలను పూర్తిగా సోదరుల వలె భావించువలెనని మరియు అన్ని విషయాలలో స్వయముగా తాము ఉన్నట్లుగా వారిని కూడ ఉంచవలెనని తద్వారా వారిలో కూడ సాంస్కృతి, సాంప్రదాయములు, ఇతర స్వేచ్చయుత ప్రజలలో ఉన్న విధముగానే వారిలో కూడ పురోగతి ఏర్పడుతుందని మరియు వారి హృదయాలలో ఆత్మాభిమానము మరియు ఆత్మవిశ్వాసము ఏర్పడి, పిరికి తనం నిరుత్సాహ భావనలు పూర్తిగా మాయమైపోతాయి. స్వేచ్చగా ఉంటూ మానవత్వపు హక్కులతో జాతి మరియు దేశము కొరకు లాభకరమైన, ఉపయోగకరమైన నివాసిగా మారును. అంతేగాకా యజమానుల హృదయాల నుండి బానిసల పట్ల గల గర్వము మరియు అహంభావాలు పూర్తిగా దూరముండవలెను. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన అభిప్రాయము, ఉత్తమమైన బోధనల ఉదాహరణలు ఏ ఇతర ధర్మాలలో మరియు జాతులలో లభించవు. ఈ వర్తమాన కాలంలో చాలా దేశాలు జగత్తు కరుణామయుడు (స) ఈ ఉత్తమ విద్యను తమ దేశ చట్టాలుగా ఆమోదింపజేసుకున్నచో సత్ఫలితాలు ఇచ్చును.

(రాబోవు సంచికలో)

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

The Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్

Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516

POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 3. Thursday, 08 MAR 2018 Issue No. 10

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.300/- (Per Issue: 6/- ) (WEIGHT: 20-50, grms / issue)

## ఆం హ\u0c1cరత్ సల్లల్లాహు అలైహి వసల్లం జగత్తు దయానుసాగరుడి స్థానములో.

(మహిళలతో, బాలలతో, బానిసలతో మరియు జంతువులతో సత్ప్రవర్తన దర్పణములో)

(వ్యాస కర్త: ఇబ్రాహీం సర్వర్ మురబ్బి సిల్‌సిలా, ఖాదియాన్. అనువాదం : ముహమ్మద్ అక్బర్ తమ్మడపల్లి)

**(గత సంచిక తరువాయి భాగం)**

హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం పిల్లలతో చాలా నిర్మోహమాటంగా ఉండేవారు. పిల్లల పట్ల ఎక్కువ ప్రేమను చూపేవారు. శ్రద్ధను కనబర్చేవారు. వారితో పరిహాసము చేసేవారు. వారిని మందలించేవారు, వారిని సంతోష పర్చేవారు. వారిని ఉల్లసపరిచేవారు.

ఇదే విధముగా హ్రజత్ జాబిర్ సమర్ (ర) ఇలా ఉల్లేఖించిరి. నేను హుజూర్ (స) తో ఫజర్ నమాజ్ సలిపాను, నమాజ్ తరువాత హుజూర్ గారు తమ గృహాల వైపు వెళ్ళుచుండగా నేను కూడ వారిని అనుసరించాను. అక్కడి చేరుకునే సరికి పిల్లలు హుజూర్ (స) గారిని స్వాగతించుటకు వేచి యుండిరి. హుజూర్ (స) వారి వద్ద ఆగిపోయిరి. హుజూర్ గారు తమ చేతులతో ఒక్కొక్కరి చేతులను స్పృశించసాగిరి. మరల వారిట్లు తెల్పిరి: ఈ క్రమంలో హుజూర్ గారు నా చేతిని కూడ స్పృశించిరి. హుజూర్ (స) నా చేతులను తన చేతులోకి తీసుకోగానే నాకు వారి చేతులు చల్లనివిగా, సువాసన భరితముగా గోచరించింది. అనగా హుజూర్ (స) తమ హస్తములను సుగంధపు సంచిలో నుండి తీసినట్లుగా గోచిరించినది.

హ్రజత్ అబూకతాదా ఒక కథనమును ఇలా తెల్పిరి: ఒకరోజు మేము జొహర్ లేదా అసర్ నమాజ్ కోసం మస్జిద్-ఏ- నబ్వీలో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి రాక కోసం ఎదురుచూ చూస్తూ కూర్చున్నాము. హ్రజత్ బిలాల్ (ర) హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు నమాజ్ వేళ అయినదని సమాచారం ఇచ్చివచ్చిరి. కాని ఆలస్యమగుచున్నది. మరి కొంత సేపు మేము వేచి ఉండగా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వచ్చేసిరి. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం హ్రజత్ జైనబ్ కుమార్తే అమామను అబుల్ ఆస్ నుండి తీసుకొని తమ మెడపై ఎత్తుకొని ఉన్నారు. అమామను ఎత్తుకొని హుజూర్ (స) ముందుకు వెళ్లి, నమాజ్ చదువించుటకు నిలబడి ఉన్నారు. మేము కూడ హుజూర్ గాని వెనుకాలే నిలబడి ఉన్నాము. కాని అమామ హుజూర్ గారి మెడపై అలాగే కూర్చొని ఉన్నారు. అదే స్థితిలో హుజూర్ గారు తక్బీర్ పలికారు. మేము కూడ తక్బీర్ పలికాము. హుజూర్ గారు అమామను ఎత్తుకొని ఖయామ్ చేశారు. కాని రుకూ చేసినప్పుడు అమామను క్రింద కూర్చోబెట్టి రుకూ చేశారు. ఆ తరువాత సజ్దా చేశారు. సజ్దా ముగించుకొని మరల ఖయామ్ కోసం నిలుస్తూ అమామను ఎత్తుకొని మళ్ళీ మెడపై కూర్చొబెట్టుకొనిరి. ఆ విధముగా హుజూర్ (స) నమాజ్‌ను పూర్తి చేసిరి. రుకూ చేసే సమయంలో దించేవారు, ఖయామ్ సమయంలో మరల ఎత్తుకునే వారు.

(సనన్ అబూ దావూద్..........)

హ్రజత్ సహల్ బిన్ సాద్ (ర) ఇలా తెల్పిరి: ఒకసారి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్ల ం సమావేశంలో ఒకరు పానియంను తీసుకవచ్చిరి. హుజూర్ (స) ఆ పానియమును సేవించిన పిమ్మట తమ కుడివైపు గల బాలునితో ఒకవేళ నీవు సమ్మతించినచో నేను ఈ పానియమును నా ఎడమ వైపు గల అనుచరులకు ఇచ్చెదనని తెలుపగా, అందుకు బాలుడు సమ్మతించలేదు. పైగా హుజూర్ మీ నుండి ప్రసాదం పొందుటకు నాకు దక్కిన ఈ అవకాశమును దేవుని ప్రమాణముగా నేను వదలుకొనుటకు సిద్ధముగా లేను, పైగా నా హక్కుపై ఎవరికి ప్రధాన్యతను ఇవ్వన్వివను అని సమాధానం ఇచ్చెను. ఈ సమాధనం విన్న తరువాత హుజూర్ (స) ఆ పాత్రను ఆ బాలుడికి ఇచ్చెను. (బుఖారి: 2366)

ఈ హదీసులో హుజూర్ (స) పిల్లల హక్కులను ఎంత వరకు కట్టుదిట్టము చేశారో మనకు తెలుస్తుంది. పిల్లల హక్కులను తెలుసుకొని వాటిని చెల్లించుటను అలవర్చుకోవాలని ఈ హదీస్ ద్వారా మనకు ఒక స్పష్టమైన సంకేతమును ఇవ్వడం జరిగింది.

హ్రజత్ ఉసామా (ర) ఇలా తెల్పినట్లు ఒక ఉల్లేఖనంలో ఇలా గలదు. హుజూర్ (స) కూతురు హ్రజత్ జైనబ్ (ర) గారి కుమారుడు తుది శ్వాస తీసుకొనుచున్నాడని, చివరి చూపు చూచుటకు ఒక్కసారి రాగలరని హుజూర్ గారికి కబురు పంపంగా, హుజూర్ గారు వారికి సలాంను సమాధానముగా పంపుచూ, సహనంను పాటించమని, అల్లాహ్ ఇచ్చాన దానిని అల్లాహ్ యే తిరిగి తీసుకున్నచో అదంతా అల్లాహ్‌కు చెందును. ప్రతి వస్తువు అతడి దగ్గర ఒక నిర్ణయిత వ్యవధి వరకు ఉండును. పుణ్యమును పొందుటకు సహనముతో వ్యవహరించవలెను. (హుజూర్ తిరస్కరించుటకు గల కారణం కేవలం ఆ బాలుడి బాధను చూసి తట్టుకోలేకనే అచటకు వెళ్ళుటకు తిరస్కరించిరని నేను భావించాను). మొత్తానికి హ్రజత్ జైనబ్ (ర) తప్పకుండా రావాలని రెండవ సారి మళ్ళి హుజూర్ గారికి కబురు పంపినారు. అప్పుడు హుజూర్ గారు సమావేశము నుండి లేచి నిలబడ్డారు. వెంటనే హుజూర్ గారి వెంట అబూద (ర) మాజ్ బిన్ జబల్ (ర) జైద్ బిన్ సాబిత్ (ర) తది తరులు కూడ నిలబడి ఉన్నారు. హుజూర్ (స) గారు హ్రజత్ జైనబ్ (ర) గారి కుమారుడిని తన ఒడిలోకి తీసుకున్నారు. ఆ బాలుడి శ్వాస ఆగిపోవుచున్నది. నీటితో నిండుగా ఉన్న గుండే నుండి నీరు కారుతున్న వచ్చు శబ్ధము వలే అతడి శ్వాస నుండి శబ్ధము వచ్చుచున్నది. ఆ పిల్లవాడిని ఒడిలోకి తీసుకొని అతడి వైపునకు చూసెను. హుజూర్ (స) గారి కన్నులలో నుండి కూడ కన్నీరు కారసాగెను. ఓ ప్రవక్త! ఇది ఏమిటి? మీరు ఎందుకు రోదిస్తున్నారు అన్ని సాద్ (ర) తెలుసుకోగా, ఇది దేవుని ఒక దాసుని హృదయములో గల కరుణా ప్రేరణ అని, దేవుడు తన దాసులలో నుండి స్వయముగా కరుణించేవారిని కరుణించుననని సెలవిచ్చిరి.

హుజూర్ (స) గారి దత్త పుత్రుడిగా జైద్ (ర) పెరుగెను. ఇతని ప్రస్తావన పవిత్ర ఖుర్‌ఆన్‌లో కూడ గలదు. ఇతడు ఒక బానిస, కాని అరబ్బులో బానిసకు ఎలాంటి విలువ లేదు. ఈ తెగ వారు చాలా పీడుతులు, ఆగ్రహానికి గురి అవుతు ఉంటుంది. హుజూర్ (స) కేవలం జైద్‌ను ఇష్టపడడమే గాకుండా అతని కుమారుడు ఉసామాను కూడ ఇష్టపడేవారు. తన పిల్లల వలే ఉసామాను కూడ పెంచెను. కొన్ని సమయాలలో ఉసామా ముక్కును కూడ హుజూర్ (స) శుభ్రపర్చేవారు. హుజూర్ (స) తన మనుమడు హుస్సేను ఒక తొడపై కూర్చోబెట్టుకోగా, ఉసామాను మరొక తెడపై కూరోచబెట్టుకునే వారు. ఇద్దరిని చాతికి గట్టిగా హత్తుకొని ఓ అల్లాహ్ ! నేను వీరిని ప్రేమిస్తున్నాను

**( 11 వ పేజిలో చదువుము)**

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz